ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 173

సోమవారం 23 డిసెంబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## సినీ పరిశ్రమ ఏపీకి రావాలని కోరుకుంటున్నా..



హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

సినీ ఇండస్ట్రీపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేశారు. అల్లూరి జిల్లాలో పర్యటించిన ఆయన.. సినీ పరిశ్రమ ఇక్కడకు రావాలని కోరుకుంటున్నానన్నారు. సినిమా షూటింగ్‌లకు అందరూ విదేశాలకు 2లో

## అల్లు అర్జున్ ఇంటిపై ఓ యూ జాక్ రాళ్ళ దాడి

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

హైదరాబాద్ - ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నివాసం దగ్గర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆదివారం సాయంత్రం సమయంలో ఓయూ జేఏసీ అల్లు అర్జున్ ఇంటి ఆవరణకు వెళ్లి నిరసనలు తెలిపింది. అంతటితో ఆగకుండా జేఏసీ నేతలు ఇంటిపైకి రాళ్లు, టమాటాలు విసిరారు. ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. కాంపౌండ్ వాల్ ఎక్కి ఆందోళనలు చేశారు. బాధితురాలికి న్యాయం చేయాలంటూ అల్లు అర్జున్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో జేఏసీ నేతలను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆరుగురిని ఆరెస్ట్ చేసారు పోలీస్ లు.

## అల్లు అర్జున్‌కు వ్యతిరేకంగా నిరసనలు..

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

పుష్ప 2 మూవీ ప్రీరిలీజ్ సందర్భంగా సంధ్యా థియేటర్ వద్ద జరిగిన తోపులాట ఘటన రోజుకో మలుపు తిరుగుతోంది. ఇప్పటికే ఈ ఘటనలో నటుడు అల్లు అర్జున్‌ను నిందితుడిగా పేర్కొన్నారు. పోలీసులు ఆయనను అరెస్ట్ చేయగా, ప్రస్తుతం మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. తాజాగా సంధ్యా థియేటర్ తోపులాట ఘటనపై అసెంబ్లీలో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అడిగిన 2లో






హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

పుష్ప 2 సినిమా హీరో అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి జరిగినట్లు తెలుస్తోంది. జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంపై గుర్తు తెలియని కొందరు దుండగులు రాళ్ల దాడికి పాల్పడినట్లు సమాచారం. ఈ దాడికి పాల్పడిందెవరనే వివరాలు తెలియాల్సి ఉంది. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం, ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో అల్లు అర్జున్ ఎపిసోడ్ రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా అసెంబ్లీలో సంధ్య థియేటర్ వద్ద తోపులాట ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించడం, అల్లు అర్జున్ వైఖరిని తప్పుపట్టడంపై అల్లు అర్జున్ ఫ్యాన్స్ మండిపడుతు న్నారు. రేవంత్ వ్యాఖ్యలపై స్పందించిన అల్లు అర్జున్ తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని, శాసనసభలో రేవంత్ చెప్పినవన్నీ అవాస్తవాలని సీఎం పేరు ప్రస్తావించకుండా చెప్పారు. తనపై ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందన్నారు. అల్లు అర్జున్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలంటూ కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ దశలో అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి జరిగింది. ఓయూ జెఏసి విద్యార్థులు ఈ ఆందోళనకు దిగినట్లు తెలుస్తోంది. విద్యార్థుల ఆందోళన, అరెస్ట్..సంధ్య థియేటర్‌లో తోపులాట ఘటనకు, రేవతి మృతికి అల్లు అర్జున్ కారణమంటూ ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో అల్లు అర్జున్ ఇంటిముందు ఆందోళన నిర్వహించారు. ఇంటి లోపలకి

## ప్రధాని మోదీకి కువైట్ అత్యున్నత పురస్కారం



న్యూఢిల్లీ - రోమింగ్ న్యూస్

భారత ప్రధాని ప్రస్తుతం కువైట్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీని కువైట్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్' తో సత్కరించింది. కువైట్ ఎమిర్ షేక్ మిశాల్ అల్-అహ్మద్ అల్-బాజెర్ అల్-సబా ఈ అవార్డును అందజేశారు. కాగా, వివిధ దేశాల నుంచి ప్రధాని మోదీ 2లో



తిరుమల విజన్-2047పై

## ఈవో సమీక్ష !

### ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే తిరుమల విజన్-2047 లక్ష్యం

తిరుమల- రోమింగ్ న్యూస్

గత ఆరు నెలల్లో తిరుమలలో అనేక మార్పులు తీసుకొచ్చినట్లు టీటీడీ ఈవో జె.శ్యామల రావు అన్నారు. తిరుమలలో గత ఆరు నెలల్లో జరిగిన అభివృద్ధిపై ఆయన తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఆదివారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ%ొ% తిరుమల క్షేత్రాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దడమే తిరుమల విజన్-2047 లక్ష్యమని అన్నారు. తిరుమలలో గత ఆరు నెలల్లో భక్తులకు మరింత నాణ్యంగా అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన నెయ్యితో లడ్డూ ప్రసాదాల తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్‌డీడీబీ విరాళంగా ఇచ్చిన రూ.70 లక్షల పరికరాలతో టీటీడీ సొంతగా కల్తీ పరీక్షల ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తిరుమలలో సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి చక్కటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తిరుమల, తిరుచానూరు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలియజేశారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి 2లో

## శ్రీ తేజ్‌కు కేంద్ర మంత్రి బండి పరామర్శ




హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

హైదరాబాద్ -సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్ర గాయాలపాలై కిమ్స్‌లో చికిత్స పొందుతున్న చిన్నారి శ్రీ తేజ్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. ఈరోజు సాయంత్రం 2లో

## బాధిత కుటుంబాన్ని పరామర్శించా

### పబ్లిసిటీ చేయలేదు కాబట్టి ఎవరికీ తెలియదు ఆ కుటుంబం ఎక్కువగా నష్టపోయింది



హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

సంధ్య థియేటర్ ఘటనలో బాధిత కుటుంబాన్ని సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు పరామర్శించలేదన్న విమర్శలపై నటుడు జగపతిబాబు స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ వీడియో విడుదల చేశారు. సినిమా షూటింగ్ పూర్తి కాగానే బాధిత కుటుంబాన్ని పరామర్శించే ందుకు తాను ఆస్పత్రికి 2లో

## మహిళల ఆసియా కప్ విజేత భారత్



సింగపూర్ -అండర్ -19 మహిళల ఆసియా కప్ భారత్ కైవసం చేసుకుంది . బంగ్లాదేశ్ పై 41 పరుగుల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 117/7 పరుగులు చేసింది..బంగ్లాదేశ్ 118 పరుగుల లక్ష్య ఛేదనకు దిగి 76 పరుగులకే అలౌట్ అయ్యింది. భారత బౌలర్లలో ఆయుషి శుక్లా 3 వికెట్లు పడగొట్టగా సోనమ్ యాదవ్, పరుణిక సిసోదియా చెరో 2 వికెట్లు, జోషిత ఒక వికెట్ పడగొట్టింది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
23 డిసెంబర్ 2024






## బాధిత కుటుంబాన్ని పరామర్శించా

మొదటిపేజి తరువాయి

వెళ్లినట్లు తెలిపారు. చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ తండ్రి, సోదరిని పలకరించేందుకు అక్కడికి వెళ్లినట్లు పేర్కొన్నారు. శ్రీతేజ్ అందరి ఆశీస్సులతో త్వరగా కోలుకుంటాడని వారికి భరోసా ఇచ్చినట్లు తెలిపారు.అందరికంటే ఎక్కువ ఎఫెక్ట్ అయింది ఆ కుటుంబం కాబట్టి నా వంతు సపోర్టు ఇవ్వాలనుకున్నాను. దానికి పబ్లిసిటీ చేయలేదు. అందుకే ఎవరికీ ఆ విషయం తెలియలేదు. దానిపై స్పష్టత ఇవ్వడానికే ఈ పోస్టు అని తెలిపారు.అందరికంటే ఎక్కువగా ఆ కుటుంబం నష్టపోయింది.. అందుకే వారికి నా మద్దతు ఇవ్వాలనుకున్నాను. దానికి పబ్లిసిటీ చేయలేదు%‰% అందుకే ఆ విషయం ఎవరికీ తెలియలేదని పేర్కొన్నారు. ఈ విషయంపై క్లారిటీ ఇచ్చేందుకే ఈ పోస్ట్ పెడుతున్నట్టు తెలిపారు.

## తిరుమల విజన్-2047 పై ఈవో సమీక్ష !

మొదటిపేజి తరువాయి

సారించినట్లు చెప్పారు. క్యూలైన్ల నిర్వహణ, భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండకుండా అదనపు ఈవో నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. 45 అతిథి గృహాలకు వారి సొంత పేర్లను తొలగించి, ఆధ్యాత్మిక పేర్లు ఉండేలా చర్యలు చేపట్టామన్నారు.

స్వర్ణాంధ్ర విజన్–2047కు అనుగుణంగా తిరుమల విజన్–2047 కోసం ప్రతిపాదనలు ఆహ్వానించినట్లు తెలిపారు. తిరుమలను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. 2019 తుడా మాస్టర్ ప్లాన్ లో భాగంగా తిరుమల జోనల్ ప్లాన్ ను తయారు చేయడం జరిగిందన్నారు.అయితే 2017 సంవత్సరం సమాచారం ఆధారంగా చేసిన ప్రతిపాదనలను ఆధునీకరించినట్లు తెలియజేశారు. దేశంలోనే ఇతర ఆలయాలకు ఆదర్శవంతంగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టామన్నారు. సుమారు 18 ప్రాజెక్టులకు ప్రణాళికల కోసం చేసేందుకు 9 సంపూర్ణ నివేదికలను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తిరుమల విజన్–2047 లక్ష్యాలను వివరించారు.

తిరుమల విజన్–2047 లక్ష్యాలు

తిరుమల నడక మార్గాల ఆధునీకరణ, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్ పార్కింగ్, నూతన లింక్ రోడ్డుల నిర్మాణం, సబ్ వే ల నిర్మాణం, రామ్ భగీచ, బాలాజీ బస్టాండులను పునర్నిర్మాణం.

భక్తులకు వసతి కోసం అలిపిరి దగ్గర 40 ఎకరాల్లో బేస్ క్యాంప్ ఏర్పాటు, ఆధ్యాత్మికత ప్రతిబింభించేలా తిరుమలలో భవనాల రూపకల్పన.

టీటీడీలో ఉన్న 31 మంది హిందూయేతర ఉద్యోగులను ప్రభుత్వ శాఖలకు పంపడం, లేదా వీఆర్ఎస్ ఇవ్వాలని బోర్డు నిర్ణయం మేరకు చర్యలు.

తిరుమలలో రోడ్ల ఆక్రమణ చేస్తూ భక్తులకు ఇబ్బంది కలిగిస్తున్న దుకాణదారులు, హాకర్ లైసెన్సుదారుల, అనధికార తట్టలపై కఠిన చర్యలు.

తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణ, అవసరమైన పార్కింగ్, మౌలిక సదుపాయాలు, మాడ వీధుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.

ఆకాశగంగ, పాపవినాశనం ప్రాంతాల్లో అభివృద్ధికి చర్యలు.

సనాతన హిందూ ధర్మ ప్రచారం, పరిరక్షణలో యువతను భాగస్వామ్యం చేసేందుకు కృషి. ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సహకారంతో యువతలో ఆధ్యాత్మికత పెంచేలా చర్యలు.

ఇప్పటి వరకు చేపట్టిన హెడీపీపీ కార్యక్రమాలపై ఆడిట్ నిర్వహించి మరింత మెరుగ్గా కార్యక్రమాలు నిర్వహణ.తిరుమలలోని ప్రైవేట్ క్యాంటీన్లలో ధరలు నియంత్రించి, పేరొందిన సంస్థలకు నిర్వహణా బాధ్యతలు అప్పగించి నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు.

తిరుమలలో వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక చర్యలు, వర్షపు నీరు, మురుగు నీరు వేరు వేరుగా వెళ్లేలా డ్రెయిన్ల నిర్మాణం.

సాంకేతిక పరిజ్ఞానంతో భక్తులకు నిర్ణీత సమయంలో దర్శనం, వసతి అందించేలా చర్యలు.

చాట్ జీపీటీ తరహాలో వాయిస్ ఆధారిత టీటీడీ చాట్ బాట్ అభివృద్ధికి ప్రయత్నం.

గతంలో ఉన్న వ్యవస్థపరమైన లోపాలను అడ్డుపెట్టుకుని భక్తులను మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు. ఎప్పటికప్పుడు పోలీసులు, విజిలెన్స్ సహకారంతో దళారుల నియంత్రణ.

## అల్లు అర్జున్ ఇంటిపై రాళ్ల దాడి..

మొదటిపేజి తరువాయి

వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించారు. కొందరు దుండగులు అల్లు అర్జున్ నివాసంపై రాళ్లు విసిరారు. రేవతి చావుకు అల్లు అర్జున్ కారణమంటూ నినాదాలు చేశారు. రేవతి కుటుంబానికి తక్షణమే రూ.కోటి సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిరసనకారులను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అల్లు అర్జున్ ఎపిసోడ్‌పై పోలీసుల క్లారిటీ.. డిసెంబర్4వ తేదీన సంధ్య థియేటర్‌కు అల్లు అర్జున్ రావడంతో భారీగా అభిమానులు తరలివచ్చారని, థియేటర్ లోపలకు వెళ్లేందుకు, హీరోను చూసేందుకు ఫ్యాన్స్ ప్రయత్నించడంతో తోపులాట జరిగిందని ఏసీపీ సంతోష్ చెప్పారు. తోపులాటలో దురదృష్టవశాత్తు ఓ మహిళ మృతి చెందిందని, ఓ బాలుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారనే విషయాన్ని అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్‌కు చెప్పామన్నారు. అల్లు అర్జున్‌కు విషయం చెప్పేందుకు ప్రయత్నించగా థియేటర్ యాజమాన్యం, మేనేజర్ అంగీకరించలేదని, తాము సమాచారం చేరవేస్తామని చెప్పి చేరవేయలేదన్నారు. తొక్కిసలాట తర్వాత థియేటర్ నుంచి బయటకు వెళ్లిపోవాలని అల్లు అర్జున్‌కు ఎంత చెపపినా వినిపించుకోలేదన్నారు. డీసీపీ ఆదేశాలతో తాను అల్లు అర్జున్ దగ్గరకు వెళ్లి విషయం చెప్పామన్నారు. సినిమా చూసిన తర్వాత వెళ్తానని చెప్పారని, ఆ తర్వాత 10 నుంచి 15 నిమిషాల సమయం ఇచ్చామన్నారు. చివరకు డీసీపీతో వెళ్లి అల్లు అర్జున్‌ను బయటకు తీసుకువచ్చామని ఏసీపీ రమేశ్ తెలిపారు.

## తెలుగు సినిమా ఇండస్ట్రీపై పగబట్టా రా...

హైదరాబాద్ రోమింగ్ న్యూస్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బాసటగా నిలిచారు. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో మాట్లాడిన వ్యాఖ్యలు ఉన్నాయని తెలిపారు. తెలుగు సినిమా ఇండస్ట్రీపై పగబట్టినట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సంధ్యా థియేటర్ ఘటనలో మహిళ మరణాన్ని ప్రతి ఒక్కరూ ఖండించారని అన్నారు. శ్రీతేజ్ కోలుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకోవడంతోపాటు అందరూ ఆ కుటుంబానికి బాసటగా నిలిచారని చెప్పారు. సమస్య ముగిసిన తర్వాత అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడితో ప్రశ్న అడిగించుకుని సినిమా లెవల్లో కథ అల్లి మళ్లీ సమస్యను సృష్టించడం సిగ్గు చేటని బండి సంజయ్ కుమార్ అన్నారు.

## శ్రీ తేజ్ కు కేంద్ర మంత్రి బండి పరామర్శ

మొదటిపేజి తరువాయి

ఆస్పత్రికి వెళ్లిన ఆయన.. శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శ్రీ తేజ్ తండ్రి, కుటుంబ సభ్యులతో మాట్లాడిన బండి సంజయ్.. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, స్థానిక బీజేపీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ . శ్రీ తేజ్ త్వరగా కోలుకోవాలని బండి ఆకాంక్షించారు.పరస్పర రాజకీయ విమర్శలను బంద్ చేయాలని కోరారు. ఈ విషయం రాజకీయం చేయడం ఆపేయండని అన్నారు. బాబు కోలుకోవాలని ముందు కోరుకోండని తెలిపారు. ప్రతి ఒక్కరూ శ్రీతేజ్ సంపూర్ణంగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించాలని బండి సంజయ్ కోరారు.

# అల్లు అర్జున్ ఒళ్లు దగ్గర పెట్టుకోని మాట్లాడాలి.. లేకుంటే తోలు తీస్తాం.. ఏసీపీ విష్ణుమూర్తి వార్నింగ్..!



సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా మరోసారి చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ఘటనపై స్పందించారు. హీరో అల్లు అర్జున్ వ్యవహార శైలిపై స్పందించారు. ఆ తర్వాత అల్లు అర్జున్ సైతం మీడియా సమావేశం నిర్వహించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాజాగా ఈ వ్యవహారంలో ఏసీపీ విష్ణుమూర్తి తీవ్రంగా స్పందించారు. ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ఓ రిమాండ్ ఖైదీ అని.. కేసు విచారణ కోర్టులో ఉండగా ముద్దాయి ప్రెస్‌మీట్ పెట్టొచ్చా? అని ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద గ్యాదరింగ్ వద్ద పోలీసులు చెప్పినా అల్లు అర్జున్ వినలేదని ఆరోపించారు.

అల్లు అర్జున్ బాధ్యత పౌరుడిగా ప్రవర్తించలేదని మండిపడ్డారు. సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ బౌన్సర్ల తోపులాటతోనే మహిళా చనిపోయిందన్నారు. బౌన్సర్లతో దౌర్జన్యం కరెక్ట్ కాదని, పబ్లిక్ ప్లేసులలో సెలెబ్రెటీలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పోలీసులు తమ విధులను సరిగానే వ్యవహరించారని.. పోలీసులంటే కనీస గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. అధికారులను ఇష్టం వచ్చినట్లు తిడితే రీల్స్ కట్ చేస్తామంటూ ఘాటుగా స్పందించారు. అల్లు అర్జున్ డబ్బు మదంతో పోలీసుల మీద అవాకులు చెవాకులు పేలుతున్నారని, విచారణను ప్రభావితం చేసే విధంగా మాట్లాడుతున్నారని ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి ఫైర్ అయ్యారు. అల్లు అర్జున్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి.. లేదంటే తోలు తీస్తామన్నారు. సినిమా వాళ్ల బట్టలు ఊడతీస్తామని.. మీరు ఉన్నదే లీజు జాగాలో.. జూబ్లీహిల్స్ ఏరియాలో మీకు అంత పెట్టి డబ్బులు ఎక్కడివని ప్రశ్నించారు.అప్పట్లో ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ఇండస్ట్రీ అభివృద్ధి కావాలని మీకు భూములు ఇచ్చారని.. వాపు చూసి బలం అనుకోవదన్నారు. సినిమా వాళ్ల దాదాగిరి ఏంటీ? అని నిలదీశారు. ఇష్టమొచ్చినట్లు టికెట్ రేట్లు పెంచారని.. ఇన్ని కోట్లు పెట్టి సినిమాలు తీయమని మేము బ్రతిమిలాడామా? అన్నారు. అసలు అల్లు అర్జున్ కి తెలంగాణలో ఆధార్ కార్డు ఉందా? అంటూ ప్రశ్నించారు. పోలీస్ అధికారులు నాకు చెప్పలేదు అంటున్నావు.. నీకు ఎందుకు చెప్పాలి నువ్వు ఏమన్నా తీస్‌మార్ ఖాన్ అనుకుంటున్నావా? నువ్వు మామూలు పౌరుడివి.. నీకు ఆధార్ కార్డు ఆంధ్రలో ఉందా తెలంగాణలో ఎక్కడ ఉందో కూడా తెలియదన్నారు. అసెంబ్లీలో నీ వల్ల గంట సమయం పోయింది.. నీ గురించి మేము ఎందుకు బాధపడాలన్నారు. తెలంగాణ సమాజం సౌమ్యులు కాబట్టి మీరు ఇంకా ఇక్కడ నాటకాలు చేస్తున్నారంటూ స్పందించారు.

## అల్లు అర్జున్‌కు వ్యతిరేకంగా నిరసనలు..

మొదటిపేజి తరువాయి

ప్రశ్నకుంవంత్ రెడ్డి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్‌తో పాటు సినీ పరిశ్రమ సంధ్యా థియేటర్ ఘటన వ్యవహారంలో బాధ్యాతరహిత్యంగా వ్యవహరించిందన్నారు. ఓ మహిళ మృతి చెందిందనే విషయాన్ని అల్లు అర్జున్‌కి చెప్పినా ఆయన కనీసం స్పందించలేదని, థియేటర్ నుంచి వెళ్లేందుకు మొదట నిరాకరించారనే విషయాన్ని తనకు పోలీస్ కమిషనర్ చెప్పారని రేవంత్ రెడ్డి స్వయంగా శాసనసభలో చెప్పారు. రేవంత్ వ్యాఖ్యలపై హీరో అల్లు అర్జున్ స్పందించారు. ఎక్కడా సీఎం రేవంత్ రెడ్డి పేరు ప్రస్తావించకుండా రేవంత్ శాసనసభలో చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తనకు ఎవరూ సమాచారం ఇవ్వలేదని, తాను ఎలాంటి ర్యాలీలు చేయలేదని చెప్పారు. అల్లు అర్జున్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా మండిపడుతున్నాయి. శాసనసభ వేదికగా సీఎం చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టడంపై కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో కాంగ్రెస్ నేతలు అల్లు అర్జున్ దిష్టి బొమ్మను దహనం చేశారు.జూబ్లీహిల్స్‌లో..కాంగ్రెస్ నేత, హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా పసియుద్దిన్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండలో అల్లు అర్జున్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అల్లు అర్జున్ తన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అల్లు అర్జున్ కేటీఆర్ డైరెక్షన్‌లో నటిస్తున్నారని బాబా పసియుద్దిన్ విమర్శించారు. మీడియా సమావేశంలో అల్లు అర్జున్ మాట్లాడిన స్క్రిప్ట్ కేటీఆర్ రాసిచ్చిందేనన్నారు. జైలు నుంచి విడుదలయ్యాక అల్లు అర్జున్‌తో కేటీఆర్ టచ్‌లో ఉన్నారని ఆరోపించారు. డ్రామారావు నాటకాలు ఎలా ఉంటాయో 20 ఏళ్ల పాటు తాను దగ్గరగా చూశానన్నారు. కేటీఆర్ ని నమ్ముకుంటే అల్లూ ఫ్యామిలీ రోడ్డున పడ్డట్లేనన్నారు. ఈ ఎపిసోడ్‌ను పొలిటికల్ టర్న్ తిప్పింది బీఆర్ఎస్ నేతలని ఆరోపించారు. అల్లు అర్జున్ రీల్ లైఫ్ లో మాత్రమే హీరో అని.. రియల్ లైఫ్‌లో మాత్రం కాదన్నారు. ఆయనలో ఎంత మానవత్వం ఉందో ప్రజలందరికీ అర్థమవుతుందని తెలిపారు. అల్లు అర్జున్ తన మాటలు వెనక్కి తీసుకోవాలన్నారు. తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వంపై బురదజల్లితే ఊరుకోబోమని హెచ్చరించారు.అల్లు అర్జున్ ఇంటిని ముట్టడిస్తాం..కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే అల్లు అర్జున్ ఇంటిని ముట్టడిస్తామని బాబా పసియుద్దిన్ తెలిపారు. గీతా ఆర్ట్స్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామన్నారు. ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేస్తున్నారని అల్లు అర్జున్ చెప్పడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా వాస్తవాలను ప్రజలకు తెలియజేశారన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ఎవరికైనా ఒకే న్యాయం ఉంటుందన్నారు. అల్లు అర్జున్ ప్రెస్‌మీట్‌లో పశ్చాత్తాపం ఎక్కడా కనిపించలేదన్నారు. అల్లు అర్జున్ సినిమా థియేటర్‌లో ఎంత సేపు ఉన్నారు.. వెళ్లేటప్పుడు ఎలా వెళ్లారో మొత్తం వివరాలు, ఆధారాలు ఉన్నాయన్నారు.

## సినీ పరిశ్రమ ఏపీకి రావాలని కోరుకుంటున్నా.. పవన్ కళ్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు..

మొదటిపేజి తరువాయి

పోతున్నారని.. అలా వెళ్లకుండా ఇక్కడే షూటింగ్‌లు చేస్తే ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అన్ని విధాలా ఆలోచించే టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు పవన్‌కళ్యాణ్..సినీ పరిశ్రమ ఏపీకి వస్తే స్వాగతిస్తా: టీడీపీ ఏపీ అధ్యక్షుడుమరోవైపు.. సినీ పరిశ్రమ ఏపీకి వస్తే స్వాగతిస్తామని చెప్పారు టీడీపీ ఏపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్. సినీ ఇండస్ట్రీ ఏపీకి వస్తే బాగుంటుందని పవన్‌కళ్యాణ్ కూడా ప్రకటించారన్నారు. ఏపీలో ఎన్నో అందమైన షూటింగ్ స్పాట్స్ ఉన్నాయన్నారు పల్లా శ్రీనివాస్. సంధ్య థియేటర్ ఘటనపై పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.."తొక్కిసలాటలో ఇంటెలిజెన్స్ వైఫల్యం కనిపిస్తోంది. ఇంటెలిజెన్స్ విభాగం పరిస్థితిని ముందే అంచనా వేయాలి. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలి. ఫిల్మ్ స్టార్స్ సైతం పరిస్థితిని అంచనా వేయగలగాలి అని సూచిస్తున్నారు. ఆ సమయంలో అల్లు అర్జున్ అక్కడికి వెళ్లాల్సింది కాదని అన్నారు. ప్రజల ప్రాణాలకు హానీ కల్గకుండా చూడాలి. బాధిత కుటుంబానికి అండగా ఉండి ఆదుకోవాలి" అని అన్నారు.

సినిమా టికెట్ల రేట్లు పెంచబోమని, బెనిఫిట్ షోలను అనుమతించబోమని ప్రకటించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అభినందించారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మాదిరిగానే ఏపీ సీఎం చంద్రబాబు కూడా ఇదే ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు రామకృష్ణ.

## మోహన్‌బాబు, అల్లు అర్జున్ ఘటనలపై తెలంగాణ డీజీపీ రియాక్షన్ ఇదే..

హైదరాబాద్ రోమింగ్ న్యూస్

తెలంగాణ డీజీపీ జితేందర్ కరీంనగర్‌లో కీలక వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన దురదృష్టకరమన్నారు. అల్లు అర్జున్‌కు తాము వ్యతిరేకం కాదన్నారు. చట్టప్రకారం చర్యలు తీసుకున్నామని, సినీ నటుడు మోహన్‌బాబుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మీడియా ప్రతినిధులపై దాడి నేపథ్యంలో చట్ట ప్రకారం మోహన్‌బాబుపై చర్యలు ఉంటాయన్నారు. పౌరులుగా అందరూ బాధ్యాతాయుతంగా ఉండాలని సూచించారు. సినిమాల్లో హీరోలైనా బయట మాత్రం పౌరులే అని చెప్పారు. పోలీసు శాఖ చట్టానికి లోబడి పనిచేస్తుందన్నారు. తప్పు ఎవరు చేసినా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పౌరులకు రక్షణ కల్పించడం తమ ప్రాధాన్యం ఆయన చెప్పుకొచ్చారు.

## చికెన్ బిర్యానీలో బ్లేడ్



హోటళ్లలో తినే పదార్థాల్లో సహజంగా పురుగులు, బొద్దింకలు రావడం చూశాం. కానీ ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలోని ఓ బార్ అండ్ రెస్టారెంట్‌లో ఏకంగా బిర్యానీలో బ్లేడ్ వచ్చింది. ఈ సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా, బీబీనగర్ మండలం, మక్త అనంతారంనకు చెందిన బింగి అయిలయ్యయాదవ్ ముగ్గురు స్నేహితులతో కలిసి ఘట్‌కేసర్ బైపాస్‌లోని ఆదర్శ బార్ అండ్ రెస్టారెంట్‌కు వెళ్లారు. అక్కడ చికెన్ బిర్యానీ ఆర్డర్ చేయగా.. వెయిటర్ బిర్యానీ తీసుకొచ్చాడు. అనంతరం బిర్యానీ తింటుండగా.. అందులో బ్లేడ్ ప్రత్యక్షమైంది. బార్ యాజమాన్యాన్ని పిలిచి బిర్యానీలో బ్లేడ్ వచ్చిందని నిలదీయగా.. నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దాంతో వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దాంతో అయిలయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే, బిర్యానీలో బ్లేడ్ వచ్చిందని కావాలనే క్రియేట్ చేశారని ఆదర్శ బార్ అండ్ రెస్టారెంట్ యాజమాన్యం తెలిపింది. బిర్యానీ చేసే క్రమంలో బియ్యాన్ని నీళ్లలో మూడుసార్లు కడిగి వడబోస్తామని, అప్పుడు రాని బ్లేడ్ తరువాత ఎలా వచ్చిందన్నారు. కావాలనే బార్ పరువు తీయాలని అలా చేశారని బార్ యాజమాన్యం వివరణ ఇచ్చింది. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని రెస్టారెంట్ నిర్వాహకులు తెలిపారు.

బిర్యానీలో ఇనుప ముక్కలు!

కస్టమర్లపై హోటల్ నిర్వాహకుల దాడిపూడూరు, డిసెంబరు 22(ఆంధ్రజ్యోతి): హోటల్‌లో భోజనం చేసేందుకు వచ్చిన యువకులను హోటల్ యజమాని వర్కర్లతో కలిసి దాడిచేసి చితకబాదారు. ఈ సంఘటన పూడూరు మండల పరిధిలోని చిట్టెంపల్లి గేటు సమీపంలో ఉన్న నక్షత్ర రెస్టారెంట్‌లో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం రేగడిఘనాపూర్‌నకు చెందిన ఆరుగురు యువకులు ఆదివారం మధ్యాహ్నం నక్షత్ర రెస్టారెంట్‌లో భోజనానికి వెళ్లారు. అనంతరం బిర్యానీ ఆర్డర్ ఇచ్చారు. వెయిటర్ బిర్యానీ తెచ్చి ప్లేట్లో పెడుతుండగా ఇనుప ముక్కలు వచ్చాయి. దాంతో యువకులు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లగా.. వేరే బిర్యానీ మార్చి ఇస్తామని చెప్పారు. దాంతో సరేనన్నారు. అయితే, ఆ తర్వాత తీసుకొచ్చిన బిర్యానీకూడా నాసిరకంగా ఉండటంతో యువకులు, నిర్వాహకుల మధ్య మాటామాటా పెరిగింది. నక్షత్ర హోటల్ యజమాన్యం ఆరుగురు యువకుల్లో నలుగురు యువకులను చితకబాదగా ఇద్దరు తప్పించుకున్నారు. యువకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుసూదనరెడ్డి తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
23 డిసెంబర్ 2024







**బీజేపీకి చాన్సిస్తేస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని రాహుల్ ఏనాడో హెచ్చరించారు**

**అల్లు అర్జున్ సీఎం రేవంత్ కు బేషరతుగా క్షమాపణ చెప్పాలి - ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

# అమిత్ షా... దేశ ప్రజలకు క్షమాపణ చెప్పు

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:
లోకసభలో బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం యాదగిరిగుట్టలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులుతో కలిసి అంబేద్కర్ ఫొటోలను ప్రదర్శిస్తూ ఆయన మీడియాతో మాట్లాడారు. అంబేద్కర్ పేరుకు బదులు దేవుడి పేరు ఉచ్చరిస్తే పుణ్యమొస్తదని లోక్‌సభలో అమిత్ షా మాట్లాడడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశ ప్రజలు అంబేద్కర్ ను దేవుడిలా కొలుస్తారని, అలాంటి గొప్ప వ్యక్తిని ఉద్దేశించి అవమానకరంగా మాట్లాడడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ గురించి తప్పుగా మాట్లాడి దేశ ప్రజలను అమిత్ షా అవమానించారన్న ఆయన.. అమిత్ షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ అన్నా అంబేద్కర్ భావజాలమన్నా మోదీ, అమిత్ షాకు నచ్చదని విమర్శించారు. బీజేపీకి 400 ఎంపీ సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని సైతం మారుస్తారని రాహుల్ గాంధీ ఎప్పుడో చెప్పారని, అమిత్ షా వ్యాఖ్యలు దీనికి బలం చేకూరుస్తున్నాయన్నారు. అంబేద్కర్ పేరు తలిస్తే దేవుడిని తలుచుకున్నట్లేనని, దేశ ప్రజలు అంబేద్కర్ ను ఆరాధిస్తున్న తీరును చూసి ఓర్వలేకే అమిత్ షా అధికారమదంతో కించపర్చే విధంగా మాట్లాడారని మండిపడ్డారు. అమిత్ షా వ్యాఖ్యలతో బీజేపీ నిజస్వరూపం దేశ ప్రజలకు అర్థమైందని, రానున్న రోజుల్లో బీజేపీకి భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు.

**అల్లు అర్జున్.. సీఎం రేవంత్ కు క్షమాపణ చెప్పు**

సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఇష్యూ గురించి అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను తప్పుబట్టిన సినీహీరో అల్లు అర్జున్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. విపక్ష సభ్యులు లేవనెత్తిన ప్రశ్నకు ఆధారాలు తెప్పించుకుని సీఎం రేవంత్ రెడ్డి ఇష్యూ జరిగిన తీరును వివరిస్తే.. అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టి సీఎం పేరు ఉచ్చరించకుండా పరోక్షంగా రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు అవాస్తవమని అనడం సరైంది కాదన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళా చనిపోగా.. ఆమె కొడుకు చావుబతుకుల మధ్య ఉన్నాడన్నారు. అలాంటి బాధిత ఫ్యామిలీని పరామర్శించడాన్ని పక్కనపెట్టి.. ఏదో అయినట్లు సినీ ఇండస్ట్రీ పెద్దలు అల్లు అర్జున్ ను పరామర్శించడానికి ఆయన ఇంటికి క్యూ కట్టడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అల్లు అర్జున్ ను పరామర్శించిన సినీ పెద్దలు హాస్పిటల్ లో చావుబతుకుల మధ్య ఉన్న శ్రీతేజ్ ను, బాధిత ఫ్యామిలీని ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. తొక్కిసలాటలో మహిళ చనిపోయిందని, కొడుకు పరిస్థితి సీరియస్ గా ఉందని అల్లు అర్జున్ కు పోలీసులు చెప్పినా చలించకుండా సినిమా మొత్తం చూసి తిరిగి వెళ్తూ చేతులు ఊపుకుంటూ పోవడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాణం పోయిందని చెప్పినా సినిమా చూస్తూ ఎంజాయ్ చేసిన అల్లు అర్జున్ కు మానవత్వమే లేదన్నారు.

అసెంబ్లీలో సీఎం మాట్లాడిన మాటలను తప్పు పట్టడమంటే రేవంత్ ను అల్లు అర్జున్ అవమానించడమేనన్నారు. అన్ని తప్పులు చేసి తిరిగి ముఖ్యమంత్రే తప్పు మాట్లాడాడని అల్లు అర్జున్ అనడం.. దానికి ట్విట్టర్ టిల్లు కేటీఆర్, అగ్గిపెట్టె డ్రామారావు హరీష్ రావు మద్దతు తెలపడం అసహ్యంగా ఉందన్నారు. అల్లు అర్జున్ వెంటనే సీఎం రేవంత్ రెడ్డికి క్షమాపణ చెప్పి తన తప్పును సరిదిద్దుకోవాలని సూచించారు.

## మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




**నకిరేకల్, రోమింగ్ న్యూస్**

ఈ నెల 28,29,30 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో టీఎస్ యుటిఎఫ్ 6వ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి కోరారు. ఆదివారం స్థానిక టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం ఆవరణలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావులతో చర్చ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎడ్ల సైదులు, నల్ల నరసింహ, జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, నలపరాజు వెంకన్న, గిరి యాదయ్య, పగిళ్ల సైదులు, కొమ్రరాజు సైదులు, గిరి యాదయ్య, రాగి రాకేష్, కే శ్రీను, పి జయసాగర్, కే రవికుమార్, రఫీ, కిషోర్, వేణుగోపాల్, నగేష్, హరికృష్ణ, చక్రపాణి చంద్రశేఖర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

## పల్లెలను ఆగం చేసినకార్పొరేట్లు

**- ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**




**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**

దేశంలో కార్పొరేట్ల ఆగమనంతో సగం పల్లెటూళ్లు పల్లెదనం కోల్పోయి వట్టి ఊర్లుగా మిగిలిపోయాయని రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యాదగిరిగుట్టలోని రెడ్డి సంక్షేమ సంఘ భవనంలో 'గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ - గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు-2024' ను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, అలాంటి పల్లెలు కార్పొరేట్ శక్తుల మాయాజాలంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. విదేశీ పరిజ్ఞానం వ్యవసాయ రంగాల్లో ఎక్కువై పండించే ప్రతి పంట, తాగే ప్రతి నీటి చుక్క కలుషితంగా మారుతున్నాయన్నారు. రైతును రాజు చేయడం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఇందులో భాగంగానే రైతు రుణాల మాఫీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. సంక్రాంతి నుండి రైతుభరోసా పథకాన్ని సైతం అమలు చేయబోతున్నామని వెల్లడించారు. ఇక 10 రాష్ట్రాలలో ఎరువులు, మందులు లేకుండా సేంద్రీయ వ్యవసాయం చేసే 115 ఉత్తమ రైతు జంటలకు 'పుడమిపుత్ర' అవార్డులు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో పనిచేసే 35 మంది అధికారులు, సైంటిస్టులు, జర్నలిస్టులకు 'కిసాన్ సేవా రత్న' అవార్డులు ప్రదానం చేసిన 'గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ' సంస్థను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, రైతు సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్యా మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, జిల్లా నాయకుడు దుంబాల వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సుధా హేమేందర్ గౌడ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
23 డిసెంబర్ 2024





# గుట్టలో భక్త జనుల కోలాహలం...!!



## ధర్మదర్శనానికి మూడు, స్పెషల్ దర్శనానికి గంట సమయం
## సండే ఒక్కరోజే రూ.57.52 లక్షల ఆదాయం
## స్వర్ణతాపడానికి రూ.5 లక్షల విరాళమిచ్చిన సత్యనారాయణ, జయలలిత దంపతులు

**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో కోలాహలంగా మారింది. సండే హాలిడే కావడంతో.. హైదరాబాద్ సహా రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు ఎక్కడ చూసినా భక్తులతో సందడిగా కనిపించాయి. భక్తుల రద్దీ కారణంగా స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వెయిట్ చేయాల్సి వచ్చిందని భక్తులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో.. నారసింహుడి ధర్మదర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం పట్టింది. భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలిరావడంతో.. కొండపైన, కిందా ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. కొండ కింద లక్ష్మీపుష్కరిణి, వ్రత మండపాలు, కల్యాణకట్ట, అన్నదాన సత్రం, పార్కింగ్ ప్రదేశం.. కొండపైన బస్ బే ఏరియా, దర్శన, ప్రసాద క్యూలైన్లు, క్యూకాంప్లెక్స్, ప్రధానాలయ ప్రాంగణం భక్తులతో జనసంద్రమయ్యాయి. ఆలయంలో నిర్వహించిన నారసింహుడి నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఇక భక్తులు జరిపించిన పలు రకాల పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా ఆదివారం ఆలయానికి రూ.57,52,702 ఆదాయం సమకూరింది. అత్యధికంగా ప్రసాద విక్రయం ద్వారా రూ.19,32,320, కొండపైకి వాహనాల ప్రవేశంతో రూ.8 లక్షలు, వీఐపీ దర్శనాల ద్వారా రూ.9.30 లక్షలు, బ్రేక్ దర్శనాలతో రూ.3,45,600 ఇన్ కమ్ వచ్చినట్లు ఆలయ ఆఫీసర్లు వెల్లడించారు.

**బంగారు తాపడం కోసం రూ.5 లక్షల విరాళం**

యాదగిరిగుట్ట నారసింహుడి విమాన గోపురానికి ఏర్పాటు చేసే స్వర్ణతాపడం కోసం విరాళాల వెల్లువ కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం హన్మకొండకు చెందిన వాకా సత్యనారాయణ జయలలిత దంపతులు బంగారు తాపడం కోసం రూ.5,01,116 విరాళంగా ఇచ్చారు. ఆలయ ఈవో భాస్కర్ రావు చేతుల మీదుగా దాతలు విరాళానికి సంబంధించిన నగదును ఆలయానికి సమర్పించారు. అనంతరం దాతలకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం కల్పించారు. తర్వాత స్వామివారి లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేశారు.

**7వ రోజుకు ధనుర్మాసోత్సవాలు**

యాదగిరిగుట్ట నరసింహస్వామి క్షేత్రంలో మొదలైన ధనుర్మాస ఉత్సవాలు ఆదివారం ఏడో రోజుకు చేరుకున్నాయి. ఉత్సవాలలో భాగంగా తెల్లవారుజామున ప్రధానాలయ ఉత్తర మండపంలో ఆండాళ్ అమ్మవారిని ప్రత్యేక వేదికపై అధిష్టించి శాస్త్రోక్తంగా పాశుర పఠనాలతో పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తరించారు. సౌభాగ్యమైన స్త్రీలకు ఎన్ని ఆభరణాలు ఉన్నా మాంగళ్యమే సౌభాగ్యాన్ని అనుగ్రహించేదని, కావున స్త్రీలు గృహస్త్రాశ్రమ ధర్మాన్ని గౌరవించాలని మహిళా భక్తులకు అర్చకులు పాశురంలో వర్ణించారు.

ఫొటోరైటప్ 22ALR502: స్వామివారి దర్శనం కోసం ప్రధానాలయ క్యూలైన్లలో వెయిట్ చేస్తున్న భక్తులు

ఫొటోరైటప్ 22ALR503: సుదర్శన నారసింహ హోమం నిర్వహిస్తున్న అర్చకులు

ఫొటోరైటప్ 22ALR504: అంతర్ ప్రాకార క్యూలైన్లలో కిక్కిరిసిన భక్తజనం

ఫొటోరైటప్ 22ALR505: ధనుర్మాస పూజల్లో పాల్గొన్న మహిళా భక్తులు

ఫొటోరైటప్ 22ALR506: స్వర్ణతాపడం కోసం రూ.5 లక్షల విరాళం ఇస్తున్న సత్యనారాయణ, జయలలిత దంపతులు







ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
23 డిసెంబర్ 2024





# కాంగ్రెస్ నాయకుల గల్లా పట్టి నిలదీయండి..

## అన్నదాతలకు కేటీఆర్ బహిరంగ లేఖ



**హైదరాబాద్ – రోమింగ్ న్యూస్**

అన్నదాతలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది అని తెలిపారు. ఇప్పుడు మేల్కోకపోతే భరోసా ఉండదు.. గోస మాత్రమే మిగులుతుందని చెప్పారు. జాగ్రత్తగా ఉండాలని.. రైతు భరోసా ఎగవేతల మోసాన్ని ఎదురించాలని సూచించారు. ఆంక్షలు.. కోతలతో సగం మందికి ఎగనామం పెట్టే ఎత్తులను చిత్తుచేయాలని సూచించారు. ప్రతి ఎకరాకు.. ప్రతి రైతుకు పెట్టుబడి ఇవ్వాల్సిందేనని పట్టుబట్టాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఎత్తులను, నక్క జిత్తులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టి నిలదీయాలన్నారు.

**రైతులకు కేటీఆర్ రాసిన బహిరంగ లేఖ యథాతథంగా..**

**తెలంగాణ రైతన్నలకు వందనం..!**

నిన్న శాసనసభలో రైతు భరోసా మీద జరిగిన చర్చను మీరు చూసే వుంటారు! రైతు భరోసా పైనా ఏమీ చెప్పకుండా.. ఎటూ తేల్చకుండా సంబంధంలేని అంశాలపైకి చర్చను మళ్లించి అసలు సంగతిని అతి తెలివితో పక్కదారి పట్టించాడు ముఖ్యమంత్రి! బాగా అలవాటైన అటెన్షన్ డైవర్షన్ జిమ్మిక్కులను ప్రదర్శించాడు! రైతు భరోసా పథకంపైన ఆంక్షలు.. అనుమానాలు.. సందేహాలు వేటికి సమాధానం చెప్పకుండా దాట వేసింది ప్రభుత్వం!అంతేకాదు.. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు రైతుబంధు పథకంపై పచ్చి అబద్ధాలతో కూడిన దుష్ప్రచారాన్ని, దాడిని చేశారు! అన్నంపెట్టే రైతును దొంగలా చిత్రించే దుర్మార్గానికి ఒడిగట్టారు! కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వరుస చూస్తే.. కోతలు కొర్రీలు పెట్టి రైతు భరోసాను సగానికి సగం ఎగవేసే ఎత్తుగడతో ఉన్నట్టు అర్థమైంది..! తిండి పెట్టే రైతుకు తొండి చేసి పైసలు ఎగ్గొట్టే పన్నాగం ప్రారంభమైంది! విధివిధానాలు.. మార్గదర్శకాలు ఏమీ సభలో చెప్పకుండా సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తాం అని ఒక మాట చెప్పి తప్పించుకుంది సర్కారు!రైతన్నలారా%ీ%రైతుబంధును బొంద పెట్టి పనికిమాలిన షరతులు విధించి అరకొరగా రైతు భరోసా అమలు చేసి మిమ్ముల్ని నిండాముంచే ఒక పెద్ద దోఖా జరగబోతున్నది! అప్రమత్తంగా వుండాల్సిన సమయం ఇది..! మోసపోకుండా జాగ్రత్తగా వుండాల్సిన సందర్భం ఇది! స్థానిక సంస్థల ఎన్నికల గండాన్ని దాటడం కోసం..ఏవో మాయోపాయాలు చేసి మమ అనిపించి పెట్టుబడి సాయానికి పూర్తిగా ఘోరీ కట్టే ఘోరాలు చేయబోతున్నారు!అన్నదాతలారా తస్మాత్ జాగ్రత్త! వంచనను గ్రహించి ఆంక్షలు వద్దని ఆందోళన చేయాల్సిన వేళ ఇది..! ఇప్పుడు మేల్కోకపోతే భరోసా వుండదు ..ఉమ్మడి రాష్ట్రంలో సాగు సంక్షోభం లో మునిగి.. వెన్ను విరిగిన తెలంగాణ అన్నదాతను ఆదుకోవడానికి కేసీఆర్ గారి నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అనేక విప్లవాత్మక పాలసీలను పథకాలను ప్రవేశపెట్టింది.! తెర్లైన రైతు తేరుకున్నడు.. ఆగమైన ఎవుసం బాగుపడ్డది! ముఖ్యంగా.. రైతుకు రంధి లేకుండా రెండు పంటలకు పెట్టుబడి సాయం అందించేందుకు కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం వ్యవసాయాన్ని ఒక పండుగలా మార్చడంలో కీలక పాత్ర పోషించింది! రైతు ఎవరి ముందూ పెట్టుబడి కోసం చేయి చాచే దుస్థితి లేకుండా వానాకాలం.. యాసంగి రెండు పంటలకు అవసరమైన పైసలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో పడే ఒక అపురూపమైన ఆలోచన ఆచరణే రైతుబంధు!

కుప్పకూలిన వ్యవసాయాన్ని నిలబెట్టాలన్న సంకల్పంతో తేడా చూప కుండా ప్రతి రైతుకూ పెట్టుబడి పైసలు ఇవ్వాలని నిర్ణయించాం! మొత్తం 11 సీజన్లలో 73 వేల కోట్ల రూపాయలను కర్షకుల ఖాతాల్లో జమ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం! అవినీతికి.. లీకేజీలకు తావులేని అతిపెద్ద నగదు బదిలీ పథకం రైతుబంధు! యావత్ ప్రపంచం మెచ్చింది..దేశంలో అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయి! అంతేకాదు%ీ% మరో 28వేల కోట్లు రుణమాఫీ కింద నేరుగా రైతుల బ్యాంకు అకౌంట్లలో పడ్డాయి! ఈ రెండు స్కీమ్ ల ద్వారానే అక్షరాలా లక్షకోట్ల రూపాయలు అన్నదాతల ఖాతాల్లో డైరెక్ట్ గా జమయ్యాయి! దుక్కి దున్నేవాడి దుఖం తీర్చాలన్న లక్ష్యంలో%ీ% రైతన్న మీద ప్రేమతో ఈ బృహత్ కార్యక్రమాన్ని అమలు చేసాం! ప్రతి పైసాను సద్వినియోగం చేసుకొని..పుట్లకొద్ది పంటలు పండించి లక్షల కోట్ల సంపద సృష్టించారు మీరు!2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్లైనా అధికారంలోకి రావాలని అన్ని వర్గాలతో పాటు రైతాంగానికి కూడా కాంగ్రెస్ పార్టీ ఇష్టమొచ్చిన హామీలను గుప్పించింది! కేసీఆర్ ఎకరానికి 10వేలే ఇస్తున్నడు.. మేం పవర్ లోకి వస్తే 15 వేలు ఇస్తామని వాగ్దానం చేసారు! రైతుభరోసా కింద ప్రతి ఎకరానికి ఏడాదికి 15వేలు ఇస్తామని పార్టీ మేనిఫెస్టోలో చెప్పారు! గద్దెనెక్కిన వంద రోజుల్లో తప్పకుండా అమలు చేసి చూపిస్తామని గ్యారెంటీ కార్డులు ఇంటింటికి తిరిగి పంచారు! కాంగ్రెస్ పార్టీ గెలిచి.. ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏడాది కాలం గడిచిపోయింది! ఇంతవరకూ రైతు భరోసా జాడా పత్తా లేదు! పదిహేను వేలు ఇయ్యలేదు సరికదా వున్న పదివేలను ఊడగొట్టారు! ఇప్పటికే రెండు పంట సీజన్లు అయిపోయాయి.. మూడో సీజన్ కూడా వచ్చేసింది! ఈ వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టారు! నిన్న యాసంగి రూ.2500 కోత వేసారు! ఇప్పటి యాసంగి ఇస్తారో లేదో తెలియదు! మొత్తంగా ఒక్కో రైతుకు ఒక్కో ఎకరానికి 17,500 రూపాయలను బాకీ పడ్డది రేవంత్ రెడ్డి సర్కారు! అన్నదాతల ఖాతాల్లో పడాల్సిన పైసలు ఇవి! రైతులకు హక్కుగా రావాల్సిన సొమ్ము ఇది! వదులుకోవద్దు!

అందుకే ప్రతి రైతు ఈ విషయాన్ని కచ్చితంగా గుర్తు పెట్టుకోవాలి! ఈ సంక్రాంతి తర్వాత రైతు భరోసా వేస్తామని చెబుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం! అందరి రైతులకు ఇస్తారా లేదా అని శాసన సభలో ప్రశ్నిస్తే సప్పుడు లేదు సమాధానం లేదు! పైగా రాళ్లూ రప్పలకు ఇచ్చి రైతుబంధు ఇచ్చి దుర్వినియోగం చేసారని అడ్డగోలు గా వాదించారు కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు! సర్కారు వైఖరిని గమనిస్తే అర్థంలేని కొర్రీలు .. కోతలు పెట్టి అరకొరగా అమలు చేసి రైతు భరోసా ఇచ్చేసినం అని చెప్పి చేతులు దులుపుకోవాలని కుట్ర చేస్తున్నట్లు స్పష్టంగా అర్థమైతున్నది! అసలు..కొత్తగా ఈ సంక్రాంతి తరువాత రైతు భరోసా వేసే రాగం ఎందుకు అందుకున్నారు? ఇప్పుడు వేసేది వానాకాలం పైసలా? యాసంగి పైసలా? ఏడాదికి ఒకే పంటకు ఇస్తారా.? రెండు పంటలకు వేస్తారా? ఈ కుట్రను కూడా రైతాంగం గుర్తించాలి! ఇప్పుడు వేయాల్సింది ఎకరానికి రూ,7500 కాదు..రూ.17500 అని అన్నదాతలు గట్టిగా అడిగితీరాలి!

రైతు భరోసా విధి విధానాలు నిర్ణయిస్తామని కేబినెట్ సబ్ కమిటీ వేసి కాలయాపన చేసారు! జిల్లాల్లో సదస్సులు పెట్టి అభిప్రాయ సేకరణ అంటూ ఇంకొంత కాలం సాగదీసారు! ఎన్నికల ముందు ఎవరి అభిప్రాయాలు తీసుకొని ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి 15వేలు ఇస్తామన్నారు..? ఇప్పుడెందుకు ఈ నాటకాలు! ఎన్నికలు ఏరుదాటగానే తెప్ప తగలేస్తున్నారా? గత ఏడాది కాలంగా లీకులు ఇస్తూ ఇన్ కం టాక్స్ కట్టేవాళ్లకు పాన్ కార్డు వున్న వాళ్లకు రైతుబంధు కట్ అని పత్రికల్లో కథనాలు రాయించారు! లక్షలాది మంది ఉద్యోగులకు ఇక భూమితో బంధం తెంపేస్తారా? బ్యాంకు లోన్లు సులభంగా రావడం కోసం ఐటీ చెల్లించి.. పాన్ కార్డు తీసుకున్న వాళ్లందరి నోట్లో మన్నుకొడతారా?కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకో కుతంత్రం కూడా చేస్తున్నది! కేంద్ర ప్రభుత్వ పీఎం కిసాన్ మార్గదర్శకాలనే రైతు భరోసా కూడా వర్తింపజేస్తామని చెబుతున్నారు! అదే.. గనుక జరిగితే రాష్ట్రంలో సగం మంది రైతులకు కూడా పెట్టుబడి పైసలు రావు! 70 లక్షలకు పైగా రైతన్నలు వుంటే..30 లక్షల మందికి కూడా పీఎం కిసాన్ రావట్లేదు! ప్రతియేటా లబ్దిదారుల సంఖ్య పడిపోతూనే వుంది! పీఎం కిసాన్ గైడ్ లైన్స్ పెద్ద దగా.. కాంగ్రెస్ దగాకోరులు ఢిల్లీలో పీఎం కిసాన్ మార్గదర్శకాలు వద్దంటారు.. గల్లీలో వాటినే ముద్దంటున్నారు! ఇప్పటికే బడేభాయ్ బాటలోనే చోటే భాయ్ నడుస్తున్నడు.. రైతు భరోసా విషయంలో కూడా ఆ తోవలోనే పోతే.. 40 లక్షల మంది పైగా అన్నదాతలకు మొండిచెయ్యే గతి! రైతు బంధు మీద కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారం అంతా.. రైతు భరోసాకు కోతలు పెట్టే దురుద్దేశంతో చేస్తున్నదే! రూ.22 వేల కోట్లు రియల్ ఎస్టేట్ ప్లాట్లకు .. క్రషర్లకు ఇచ్చారని దుష్టబుద్ధితో దుర్మార్గమైన ప్రచారం చేస్తూ రైతులను అవమానిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం! వాస్తవం ఏంటంటే..వానాకాలంలో పోల్చితే యాసంగిలో సాగు తగ్గుతుంది! పత్తి, పసుపు, చెరుకు వంటి పంటలు రెండు సీజన్లు వేయడం సాధ్యంకాదు! కేసీఆర్ ప్రభుత్వం నాడు.. యాసంగిలో కూడా వానాకాలం లెక్క ప్రకారామే రైతుబంధు పైసలు జమ చేసింది! యాసంగిలో వేసిన రైతు బంధు పైసలను దుర్వినియోగం లెక్కల్లో వేసి అన్నదాతలను దొంగలుగా చేసి చూపుతున్నారు.. కాంగ్రెస్ గజదొంగలు!ఇప్పుడు సీఎంగా వున్న రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో వున్నప్పుడు రెండు పంటలకు కాదు.. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని మయాదారి ముచ్చట్లు చెప్పాడు! ఆ మనిషే ఇప్పుడు.. రెండో పంటకు ఇచ్చిన రైతుబంధుపై తప్పుడు ప్రచారం చేసి కర్షకులను కించ పర్చేలా మాట్లాడుతున్నడు! ఖజానాలో సొమ్మంతా రైతు కొల్లగొట్టినట్టు ప్రచారం చేయడం సమంజసమా? ఐదెకరాలు లోపే ఇస్తామని.. పంటలు వేసారో లేదో సర్వేలు చేసి డబ్బులు వేస్తామని అన్నం పెట్టే రైతు మీద ఆంక్షలు పెట్టడం అనుమానించడం న్యాయమా? బక్క రైతుకే ఎందుకు ఇన్ని షరతులు..! అన్నంపెట్టే వాళ్లంటే అంత అలుసా? ఎన్నికల ముందు.. అందరికీ అన్నీ అని చెప్పి.. ఇప్పుడు కొందరికే అని మాట మార్చడం నీతిలేని నీచమైన మోసం కాదా? నిజానికి..రైతుబంధు లబ్ధి దారుల్లో 80 శాతం దళిత గిరిజన బహుజన రైతులే వున్నారు! పదెకరాలు పైబడి వున్న రైతులు 1.3 శాతం మంది మాత్రమే వున్నారు! బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ లెక్కలను పక్కాగా తేల్చింది! ఈ వాస్తవాలను కప్పిపుచ్చి.. రైతుబంధు మీద తప్పుడు ప్రచారం అందుకున్నారు!

పంట పెట్టుబడి రైతు హక్కు.. భిక్ష కాదు! రైతుకు ఏమిచ్చినా ఎంతిచ్చినా తక్కువే! విత్తు వేసిన నాటి నుంచి పంట అమ్మేదాకా ఎన్ని గండాలో రైతుకు! రాష్ట్రంలో 47 శాతం మందికి ఉపాధినిచ్చే పెద్ద పరిశ్రమ వ్యవసాయం! రెతులు రైతు కూలీల బతుకుదెరువు బాగుండాలంటే వ్యవసాయానికి సబ్సిడీ ఇవ్వాల్సిందే కదా! రైతన్నకు ఇచ్చే సాయాన్ని దానధర్మంగా చూడొద్దు.. భారంగా చూడొద్దు బాధ్యతగా చూడాలి. సీఎం రేవంత్ రెడ్డి.. నాడు ప్రతిపక్షంలో వున్నప్పుడు 22 లక్షల మంది కౌలు రైతులకు పెట్టుబడి పైసలు గ్యారెంటీ ఇస్తామని బహిరంగ లేఖ రాసాడు! అసలు రైతుతో పాటు.. కౌలు తీసుకున్న రైతుకు కూడా ఎకరానికి 15వేలు తప్పకుండా ఇస్తామని హామీ ఇచ్చారు! ఆ 22 లక్షల మంది కౌలు రైతులు కళ్లల్లో ఒత్తులేసుకొని ఎదురు చూస్తున్నారు రైతు భరోసా కోసం..! సంక్రాంతి తర్వాత వేసే రైతు భరోసా కౌలు రైతులకు పడుతుందో లేదా అని అడిగితే సర్కారు నుంచి సమాధానం లేదు!చైతన్యవంతమైన తెలంగాణ రైతాంగం కాంగ్రెస్ సర్కారు ఎత్తులను నక్కజిత్తులను తిప్పికొట్టాలి! గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులకు గల్లా పట్టి నిలదీయాలి..! నిన్న ఎన్నికల్లో చెప్పిన మాటలేంటి.. ఇప్పుడు చేస్తున్న మాయలేంటని మంత్రులను ఎమ్మెల్యేలను నిగ్గదీసి ప్రశ్నించాలి! రైతుల ఆకాంక్ష ఏంటో.. అభిప్రాయం ఏంటో తెలిసేలా సెగ పుట్టించాలి! మౌనంగా వుంటే దగా పడతాం..! నోరు విప్పకుంటే అన్యాయమైపోతాం..! సాధించుకున్న పెట్టుబడి హక్కు గంగలో కలిసిపోతుంది!మీతో కలిసి మేము నడుస్తాం..! మీ ఆందోళనకు అండగా వుంటాం..! నమ్మించి నట్టేట ముంచే వంచన చేయడానికి చూస్తున్న కాంగ్రెస్ ను పల్లెల్లో దంచికొడదాం..! కొట్లాట మనకు కొత్తగాదు, బీఆర్ ఎస్ అంటే.. భారత రైతు సమితి..! రైతుకు కేసీఆర్ సర్కారు ఇచ్చిన రక్షణ కవచాలను కాంగ్రెస్ ప్రభుత్వం కబలిస్తుంటే చూస్తూ వూరుకోం..!

# అభిమానులకు అల్లు అర్జున్ కీలక రిక్వెస్ట్..!



**హైదరాబాద్ – రోమింగ్ న్యూస్**

ప్రముఖ నటుడు అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా అభిమానులకు కీలక సూచన చేశారు. తన ఫ్యాన్స్ తమ అభిప్రాయాలను బాధ్యతాయుతంగా వ్యక్తపరచాలని, ఎవరినీ వ్యక్తిగతంగా కించపరిచే విధంగా పోస్టులు వేయవద్దని సూచించారు. ఫ్యాన్స్ ముసుగులో గత కొన్ని రోజులుగా ఫేక్ ఐడీ, ఫేక్ ప్రొఫైల్స్‌తో పోస్టులు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. నెగెటివ్ పోస్టులు వేస్తున్న వారికి దూరంగా వుండాలని నా ఫ్యాన్స్‌కు సూచించారు. సంధ్య థియేటర్ వ్యవహారం కొత్త మలుపు తీసుకున్నది. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి అల్లు అర్జున్‌పై తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే.

థియేటర్‌లో ఒక తల్లి చనిపోయినా మానవత్వం లేకుండా రూఫ్‌టాప్ ఓపెన్ చేసి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయాడని విమర్శించారు. అయితే, పోలీసుల అనుమతి లేకుండానే థియేటర్‌కు వెళ్లి, రోడ్‌షో, ర్యాలీ నిర్వహించినట్లు వస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవమని అల్లు అర్జున్ స్పష్టంచేశారు. అయితే, తనపై వస్తున్న విమర్శలపై అల్లు అర్జున్ తోసిపుచ్చారు. తొక్కిసలాట ఘటనలో తన వ్యక్తిత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని వాపోయారు. థియేటర్ వద్ద జరిగిన ఘటన చాలా దురదృష్టకరమని.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నానని, చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. తన ఇమేజ్‌ను డ్యామేజ్ చేసే ప్రయత్నం జరుగుతుందని వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

# తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోంది : ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ – రోమింగ్ న్యూస్**



తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని.. ఈ చర్యను యావత్ తెలంగాణ సమాజం కలిసికట్టుగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ మహిళలను, పండుగలను అవమానించారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి అందరి అమ్మ వంటిదని.. ఆ తల్లిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఎన్నారై విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆన్‌లైన్ సమావేశంలో వివిధ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎన్నారై విభాగం మహేశ్ బిగాల సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైలు పోషించిన పాత్రను మరవలేమన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో అవహేళనలకు గురైనా కూడా తెలంగాణ తల్లి మనతో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లికి ఉద్యమ కారులు, కవులు, కళాకారులు కలిసి రూపం ఇచ్చారని, అలాంటి తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జొన్నలు, మక్కలు విదేశాల్లో కూడా పండుతాయని, అలాంటప్పుడు అవి తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమంటూ ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. విగ్రహం మార్చడం విషయంలోనూ ప్రభుత్వం గోప్యత పాటించిందని, ప్రజల ఆమోదం ఉన్నట్లయితే గోప్యత ఎందుకు పాటించినట్లని ప్రశ్నించారు.

ఉద్యమ తెలంగాణ తల్లి కోసం మరొక పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లిపై ప్రేమతో విగ్రహ ప్రతిష్టాపన కోసం అనేక గ్రామాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని వెల్లడించారు. కొత్త తెలంగాణ తల్లికి గెజిట్ జారీ చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భారత మాత, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు కూడా గెజిట్ ఉందా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నారైలు మాట్లాడుతూ బతుకమ్మకు పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడానికి ఎమ్మెల్సీ కవిత ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని తిప్పికొట్టడంలో తాము కూడా భాగస్వాములవుతామని ప్రకటించారు.ప్రపంచవ్యాప్తంగా వివిధ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండగుతామని, మన సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం కృషి చేస్తామన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లిని రక్షించుకునే క్రమంలో తమ వంతు సాయం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం, జాగృతి రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, వివిధ దేశాల బీఆర్ఎస్, జాగృతి నాయకులు జ్యోతి ముద్దం, నవీన్ రెడ్డి, నాగెందర్ రెడ్డి, సుమన్ బల్మూరి, నాగరాజు గుర్రాల, కల్యాణ్ కాసుగంటి, నందిని, అనిల్ శ్రీకర్, శేఖర్, కిశోర్, ప్రభాకర్, సంపత్, రవి దన్నపునేని, హరి ప్రసాద్, శ్వేత, ఆదర్శ, సుకృతి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
23 డిసెంబర్ 2024






# పీవీ సింధు పెళ్లి

రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో వ్యాపారవేత్త వెంకట్ దత్తా సాయితో సింధు ఏడడుగులు వేశారు. అయితే సింధు పెళ్లి సందర్భంగా తన ఆస్తి విశేషాలను ఇక్కడ చూద్దాం.భారత స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఈరోజు (డిసెంబర్ 22న) ఉదయ్‌పూర్‌లోని విలాసవంతమైన రిసార్ట్ రాఫెల్స్‌లో తన కాబోయే భర్త వెంకట దత్త సాయితో వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఈ క్రమంలో డిసెంబర్ 24న సింధు స్వస్థలం హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్‌ను ఏర్పాటు చేశారు. అయితే సింధు తన ఆటతోపాటు ఎంతో పేరు ప్రఖ్యాతులు రావడంతో అపారమైన సంపదను కూడా దక్కించుకున్నారు. దీంతో ప్రపంచంలోని అత్యంత ధనిక బ్యాడ్మింటన్ క్రీడాకారిణుల్లో పీవీ సింధు ఒకరిగా నిలిచారు. ఆయితే ప్రస్తుతం పీవీ సింధు వివాహం సందర్భంగా ఆమె సంపద గురించి ఇప్పుడు తెలుసుకుందాం.నికర విలువ ఎంతో తెలుసా..29 ఏళ్ల పీవీ సింధు హైదరాబాద్‌లో జన్మించింది. జూలై 5, 1995న హైదరాబాద్‌లో జన్మించిన పీవీ సింధు పూర్తి పేరు పూసర్ల వెంకట సింధు. ఒలింపిక్స్‌లో బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో రజతం, కాంస్య పతకాలు సాధించిన పీవీ సింధు.. ఇప్పటి వరకు కెరీర్‌లో పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించింది. మీడియా కథనాల ప్రకారం పీవీ సింధు మొత్తం నికర విలువ దాదాపు 60 కోట్ల రూపాయలు. ఆమె భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యంత ధనిక బ్యాడ్మింటన్ క్రీడాకారిణులలో ఒకరిగా ఉన్నారు.

లగ్జరీ కార్ల యజమాని..దీంతోపాటు సింధుకు ఖరీదైన కార్లు కూడా ఉన్నాయి. ఆమెకు క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కారు బహుమతిగా ఇచ్చారు. ఇది కాకుండా ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా థార్ కారును బహుమతిగా ఇచ్చారు. సింధు వద్ద బీఎమ్‌డబ్ల్యూ వంటి బ్రాండ్‌ల కార్లు కూడా ఉన్నాయి.

అత్యంత ధనిక బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా..బ్యాడ్మింటన్ ఆడటంతో పాటు పీవీ సింధు ఆదాయ వనరు బ్రాండ్ ఎండార్స్‌మెంట్. ఆమె బ్యాంక్ ఆఫ్ బరోడా, ఏషియన్ పెయింట్స్, మేబెల్‌లైన్ వంటి బ్రాండ్‌లకు ప్రకటనలు చేస్తున్నారు. ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యంత ధనిక బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ కావడం విశేషం. 2019 సంవత్సరంలో ఫోర్బ్స్ ప్రపంచంలోని 15 మంది ధనిక మహిళా క్రీడాకారుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో 13వ స్థానంలో నిలిచిన ఏకైక బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సింధు. ఆ తర్వాత భారత్‌లోనే కాదు ప్రపంచంలోనే అత్యంత ధనిక బ్యాడ్మింటన్ స్టార్‌గా అవతరించింది. అప్పుడు ఆమె నికర ఆస్తి విలువ రూ.38.9 కోట్లకుపైగా ఉంటుందని తెలుస్తోంది.

# స్మృతి మంధాన సెంచరీ మిస్..

## కానీ లారా రికార్డు బద్దలు కొట్టి ప్రపంచ రికార్డ్




వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో భారత స్టార్ బ్యాట్స్‌ఉమెన్ స్మృతి మంధాన 91 పరుగుల ఇన్నింగ్స్ ఆడింది. ఆ క్రమంలో సెంచరీ మిస్ అయ్యింది. కానీ ఈ ఇన్నింగ్స్‌తో తన పేరిట సరికొత్త ప్రపంచ రికార్డును లిఖించుకుంది.ఉమెన్స్ భారత్, వెస్టిండీస్ మధ్య మూడు వన్డేల సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 314 పరుగులు చేసింది. టీమ్ ఇండియా అద్భుతమైన బ్యాటింగ్ వెనుక స్మృతి మంధాన (%ూఎతీఱఱ మీఖఅస్త్ఘుఖ%) సహకారం అద్భుతంగా ఉందని చెప్పవచ్చు. ఎందుకంటే ఈ మ్యాచ్‌లో స్మృతి 91 పరుగుల ఇన్నింగ్స్ ఆడింది. దీంతో ఈ మ్యాచ్‌లో భారత జట్టు భారీ స్కోరును చేరుకుంది. మంధాన తొలి వికెట్‌కు ప్రతీకా రావత్‌తో కలిసి 110 పరుగులు, రెండో వికెట్‌కు హర్లీన్ డియోల్‌తో కలిసి 50 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. ఈ మ్యాచ్‌లో ఆమె సెంచరీ చేయలేకపోయింది. కానీ ఆమె తన పేరిట సరికొత్త ప్రపంచ రికార్డును దక్కించుకుంది.

స్మృతి ప్రపంచ రికార్డుభారత స్టార్ బ్యాట్స్‌వుమెన్ స్మృతి మంధాన రోజురోజుకు సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఈ క్రమంలోనే తొలి వన్డే మ్యాచ్‌లోనే రికార్డు సృష్టించింది. మహిళల అంతర్జాతీయ మ్యాచ్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచింది. ఈ క్రమంలో 2024లో 1602 పరుగులు చేసింది. ఇంతకుముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికాకు చెందిన లారా వోల్వార్డ్ పేరిట ఉండేది. ఆమె పేరు మీద మొత్తం 1593 పరుగులు ఉన్నాయి.

మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణులు

స్మృతి మంధాన – 1602 పరుగులు (సంవత్సరం 2024)
లారా వోల్వార్డ్ – 1593 పరుగులు (2024)
నికర బ్రంట్ – 1346 పరుగులు (2022)
స్మృతి మంధాన – 1291 పరుగులు (2018 సంవత్సరం)
స్మృతి మంధాన – 1290 పరుగులు (సంవత్సరం 2022)

అద్భుతమైన ఫామ్‌లో స్మృతి మంధాన

భారత స్టార్ స్మృతి మంధాన మళ్లీ అద్భుతమైన ఫామ్‌లోకి వచ్చింది. టీమిండియా తరఫున ఆడిన గత ఐదు మ్యాచ్‌ల్లో అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఇందులో ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే మ్యాచ్‌లో ఆమె 105 పరుగుల ఇన్నింగ్స్ ఆడింది. దీని తర్వాత వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20లో 54 పరుగులు, రెండో టీ20లో 62 పరుగులు, మూడో టీ20లో 77 పరుగులు చేసింది. వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో మంధాన 91 పరుగులతో ఇన్నింగ్స్ ఆడింది. ఆమె ఇదే ఫామ్‌ను ఎక్కువ కాలం కొనసాగిస్తే టీమ్ ఇండియాకు మరింత ప్రయోజనకరంగా ఉండనుంది.

ప్రశంసలు..ఈ విషయం తెలుసుకున్న మాజీ క్రికెటర్లు, క్రీడాభిమానులు స్మృతి మంధానను అభినందిస్తున్నారు. భారత మాజీ క్రికెటర్ మిథాలీ రాజ్, ఆమెను "మహిళల క్రికెట్‌కు ఒక అద్భుతమైన నాయకురాలు" అని అభివర్ణించారు. "స్మృతి మంధాన ప్రతి కొత్త మ్యాచ్‌తో తమ నైపుణ్యాన్ని, శ్రమను పెంచుకుంటూ, సరికొత్త రికార్డులను సాధిస్తున్నారని అన్నారు. ఆమె ప్రదర్శన మహిళల క్రికెట్ ప్రపంచానికి గౌరవాన్ని చేకూరుస్తుందని మిథాలీ పేర్కొన్నారు.

# చైనాలో ఐఫోన్లపై యాపిల్ భారీ డిస్కౌంట్స్.. ఏడాదిలో రెండోసారి.. ఎందుకంటే?



సాధారణంగా యాపిల్ ఐఫోన్ కొనాలంటే కాస్త ఆలోచించాల్సిందే. ఎందుకంటే ఆ స్థాయిలో ఉంటాయి వాటి ధరలు. ఎప్పుడో కొత్త మోడల్ వస్తే గానీ పాత మోడళ్ల ధరలు తగ్గవు.అందుకే ఐఫోన్ వాడాలనుకునేవారు ఏ ఆఫర్‌లోనో తక్కువ ధరకు వచ్చినప్పుడు వీటిని కొనుగోలు చేస్తుంటారు. అలాంటిది చైనాలో యాపిల్ ఐఫోన్ల ధరలను అమాంతం తగ్గిస్తోంది. లేటెస్ట్ మోడళ్లపైనా భారీ డిస్కౌంట్ అందిస్తోంది.అమెరికా, భారత్ తరహాలోనే యాపిల్‌కు చైనా అతిపెద్ద మార్కెట్. ప్రపంచ మార్కెట్‌లో శాంసంగ్ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్న ఆ సంస్థకు చైనాలో మాత్రం హువావే సవాల్ విసురుతోంది. తన అమ్మకాలు పెంచుకుంటూ యాపిల్ మార్కెట్ వాటాకు గండిపెడుతోంది. ఇది యాపిల్‌ను కలవరపెడుతోంది. అందుకే విక్రయాలు పెంచుకునేందుకు తంటాలు పడుతోంది. ఇందులో భాగంగా మే 28 వరకు యాపిల్ తన అధికారిక స్టోర్‌లో భారీ తగ్గింపు ధరకే ఐఫోన్లను విక్రయిస్తోంది. ఐఫోన్ లేటెస్ట్ మోడల్ అయిన ఐఫోన్ 15 ప్రో మ్యాక్స్ 1టీబీ వెర్షన్‌పై 2300 యువాన్లు (318 డాలర్లు) మేర డిస్కౌంట్ అందిస్తోంది. అంటే భారత కరెన్సీ ప్రకారం రూ.27 వేలు అన్నమాట. ఐఫోన్ 15 బేస్ వేరియంట్‌పైనా 1400 యువాన్ల (రూ.16వేలు) మేర డిస్కౌంట్ అందిస్తోంది. ఈ ఏడాదిలో ఇలా ధరలు తగ్గించడం ఇది రెండోసారి.ప్రీమియం సెగ్మెంట్‌లో యాపిల్‌కు హువావే గట్టి పోటీనిస్తోంది. ఇటీవల ఆ కంపెనీ ప్యూరా 70 సిరీస్, మేట్ 60 ఫోన్లను లాంచ్ చేసింది. హువావే విక్రయాల వృద్ధికి ఇవి దోహదపడుతున్నాయి. దీంతో ఇటీవల వెలువడిన తొలి త్రైమాసిక ఫలితాల్లో గతేడాదితో పోలిస్తే అమ్మకాల్లో 70 శాతం వృద్ధిని నమోదు చేసింది. అదే సమయంలో యాపిల్ అమ్మకాలు 19 శాతం మేర క్షీణించినట్లు కౌంటర్ పాయింట్ రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. దీంతో 2023 తొలి త్రైమాసికంలో 20 శాతంగా ఉన్న యాపిల్ మార్కెట్ వాటా.. ఈ ఏడాది 15.7 శాతానికి పడిపోయింది. హువావే మార్కెట్ వాటా 9.3 శాతం నుంచి 15.5 శాతానికి పెరిగింది. హువావేతో పాటు ఇతర చైనా స్మార్ట్‌ఫోన్ కంపెనీల నుంచి కూడా యాపిల్‌కు గట్టి పోటీ ఎదురవుతోంది. ప్రపంచవ్యాప్తంగా విక్రయాల సంఖ్యపై ప్రభావం చూపుతోంది. ఈ నేపథ్యంలోనే యాపిల్ భారీ డిస్కౌంట్లు ప్రకటిస్తూ వినియోగదారులను ఆకర్షిస్తోంది.

# నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు.. నిఫ్టీ ఏ 22,455

ముంబయి: అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల నేపథ్యంలో దేశీయ స్టాక్ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి.ఉదయం 9:21 గంటల సమయంలో సెన్సెక్స్ 100 పాయింట్లు నష్టపోయి 73,906 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 46 పాయింట్లు కుంగి 22,455 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.31 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో టెక్ మహీంద్రా, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ, విప్రో, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. నెస్లే ఇండియా, ఎం అండ్ ఎం, హెచ్‌యూఎల్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు అత్యధికంగా నష్టపోతున్న జాబితాలో ఉన్నాయి.అమెరికా మార్కెట్లు సోమవారం మిశ్రమంగా ముగిశాయి. ఆసియా-పసిఫిక్ సూచీలు నేడు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు శనివారం జరిగిన ప్రత్యేక సెషన్‌లో నికరంగా రూ.93 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు సైతం రూ.153 కోట్ల వాటాలను అమ్మేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 83.21 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.







# విద్యుత్తు విధాన మార్గదర్శకాలు త్వరలో



దిల్లీ: మనదేశంలో విద్యుత్తు వాహనాల (ఈవీ) ఉత్పత్తి, వినియోగాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేస్తోంది.ఈవీ నూతన విధాన మార్గదర్శకాలను ఆవిష్కరించడానికి సన్నద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఈవీ తయారీ సంస్థలు, బ్యాటరీలు, విడిభాగాలు, పరికరాలు ఉత్పత్తి చేసే సంస్థలతో మరోసారి సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ భారీ పరిశ్రమల శాఖ నిర్ణయించింది. రెండు నెలల్లోపే ఈ సమావేశం జరిగే అవకాశాలు ఉన్నాయి. టెస్లా వంటి అంతర్జాతీయ సంస్థలను, దేశీయంగా ఇతర పారిశ్రామిక దిగ్గజ సంస్థలను మన ఈవీ రంగంలోకి ఆకర్షించడం ప్రధాన లక్ష్యంగా, మార్గదర్శకాలను ఆవిష్కరించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు ఒక ఉన్నతాధికారి వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది మార్చి నెలలో ఈవీ విధానం (స్కీమ్ టు ప్రమోట్ మానుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్) తీసుకువచ్చింది. ఈ విధానం కింద ప్రభుత్వం నుంచి రాయితీలు పొందాలంటే కొత్తగా మనదేశంలో పెట్టుబడి పెట్టాలి. ఇంతకు ముందు పెట్టిన పెట్టుబడికి మాత్రం రాయితీలు రావు. ఏప్రిల్‌లో దీనిపై కేంద్ర ప్రభుత్వం ఒక సమావేశం నిర్వహించింది. టెస్లా, మరికొన్ని ఇతర సంస్థల ప్రతినిధులు దీనికి హాజరయ్యారు. మరో దఫా పరిశ్రమ వర్గాలతో సమావేశం నిర్వహించి, ఆ తర్వాత మార్గదర్శకాలను జారీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. కొత్తగా ఈవీ ప్రాజెక్టుపై 500 మిలియన్ డాలర్ల (సుమారు రూ.4150 కోట్లు) పెట్టుబడి పెడితే, పన్నుల భారం తగ్గటంతో పాటు, పలు రాయితీలు లభిస్తాయి. ఈ విధానం ప్రకారం రాయితీలు ఆశించే సంస్థలు, ఈ ఏడాది జులై 31 తర్వాత ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవచ్చు. నాలుగు నెలల పాటు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆ తర్వాత ఆయా సంస్థల అర్హతలను పరిశీలించి ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. అటువంటి సంస్థలు మూడేళ్లలో తమ ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభించాల్సి ఉంటుంది. అయిదేళ్లలో కనీసం 50 శాతం డీవీఏ (దేశీయంగా విలువ జతచేయాలి) సాధించాలి. అంటే ఆ మేరకు విడిభాగాలను మనదేశంలో ఉత్పత్తి చేయాలి.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
23 డిసెంబర్ 2024





# కుర్తా డిజైను వెనక్కీ చేరింది

అందమైన పెండెంట్లు చేతిపైన చేరిపోతే... ప్రత్యేక సందర్భాలకు ఎంచుకునే కుర్తాలు ఇంకాస్త వైవిధ్యంగా వచ్చేస్తే... మెళ్లో వేసుకునే గొలుసు జుట్టుకు సింగారమైతే...నలుగురిలో మనమే ఫ్యాషన్ ఐకాన్‌గా మారిపోతాం కదూ... ఆ గుర్తింపును తెచ్చేందుకే ఫ్యాషన్ మాంత్రికులు కొన్ని ప్రయోగాలు చేస్తున్నారిప్పుడు. బ్లవుజుల్ని కుట్టించుకుంటున్నప్పుడు చేతులకు ఫలానా డిజైను ఉండాలనీ.. వీపుభాగంలో టాజిల్స్ పెట్టాలనీ, డోరీ కావాలనీ.. ఎంబ్రాయిడరీవర్క్ చేయాలనీ.. రకరకాలుగా చెప్పేస్తుంటాం కదూ. ఇప్పుడు అదే వర్క్‌ను కుర్తాల వీపు భాగానికీ చేయించుకుంటున్నారు ఫ్యాషన్ ప్రియులు. అంటే – ప్రత్యేక సందర్భాల్లో ఎంచుకునే కుర్తాలకు ముందువైపు ఎంత వర్క్ చేసినా... వెనుకవైపు దాదాపు సాదాగానే వదిలేస్తుంటారు డిజైనర్లు. అలా వదిలేయకుండా ఏదో ఒక వర్క్ చేస్తే... లుక్ అదిరిపోతుందనే ఉద్దేశంతో కుర్తా వీపుభాగంపైన ఇలా ఎంబ్రాయిడరీ వర్క్ చేయించుకుంటున్నారు. అక్కడితోనే ఆగిపోకుండా డోరీలకు బదులుగా రకరకాల టాజిల్స్‌నూ పెట్టించేసుకుంటున్నారు. ఈ కుర్తాలన్నీ అలా డిజైను చేసినవే. పెండెంట్ టాటూలు నచ్చాయా...చిన్నగా ఉండి, రంగురంగుల్లో మెరిసే పెండెంట్లు సాదా చెయిన్లకు మంచి కాంబినేషన్ అవుతాయి కదూ. అలాంటి రంగురంగుల పెండెంట్లే ఇప్పుడు చేతులపైనా చేరిపోతున్నాయి. అదెలాగంటారా... టాటూల్లో కొత్తగా వచ్చేస్తున్న ట్రెండ్‌లో భాగంగా రంగురాళ్లను పోలిన టాటూలను పెండెంట్ రూపంలో శరీరంపైన వేయించుకునేందుకు ఆసక్తి చూపిస్తోంది ఈతరం. 'జ్యువెలరీ పెండెంట్ టాటూ'ల పేరుతో పిలుస్తున్న వీటిని చూసినప్పుడు అచ్చంగా రంగురంగుల రాళ్ల పెండెంట్లను శరీరంపైన అలా ఎలా పడిపోకుండా అతికించుకున్నారబ్బా అనేంత సహజంగా కనిపిస్తాయివి. ఆ లుక్‌ను తీసుకొచ్చేందుకు టాటూ ఆర్టిస్టులు కూడా అలాంటి రంగుల్ని ఎంచుకుంటూ వాటికి బంగారు నగిషీలను అద్దుతూ త్రీడీలుక్ తెచ్చేందుకు రెడీ అయిపోతున్నారు. తలకీ ఉన్నాయి చెయిన్లు... పిల్లల జుట్టుకు పెట్టేందుకు హెయిర్‌బ్యాండ్లు ఎప్పటినుంచో అందుబాటులో ఉన్నాయి. ఒకప్పుడు కేవలం రంగురంగుల్లోనే వచ్చిన ఆ హెయిర్‌బ్యాండ్లు సైతం ఈతరం మెచ్చేలా మెత్తని వస్త్రంతో, బొమ్మలతో, పూసలతో, చీకట్లో వెలిగే విధంగా.. ఇలా బోలెడన్ని మోడళ్లలో రావడమూ తెలిసిందే. ఇప్పుడు ఆ హెయిర్‌బ్యాండ్‌లనే ఇంకాస్త మార్చి.. ఇదిగో ఇలా పెద్దవాళ్లకోసం తయారుచేస్తున్నారు ఫ్యాషన్ డిజైనర్లు. 'హెడ్‌చెయిన్స్' పేరుతో వస్తున్న వీటికి ఎలాస్టిక్ లేదా హుక్స్ ఉంటాయి. దాంతో ఇవి చూడ్డానికి బ్రేస్‌లెట్‌లా చిన్నసైజు నెక్లెస్‌ల మాదిరిగా కనిపిస్తాయి. వీటిని తలపైన హెయిర్‌బ్యాండ్ తరహాలో పెట్టుకుని హుక్కుల్ని జుట్టుకు తగిలించుకుంటే సరిపోతుంది. ఈ హెడ్‌చెయిన్లలో సాదా డిజైనుతోపాటు.. కుందన్లూ రంగురంగుల రాళ్లూ ముత్యాలూ పొదిగినవీ.. వంటివెన్నో ఉన్నాయి.



# కాఫీ తాగితే ఏమవుతుందో తెలుసా?



ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే మన చేతులను ఆక్రమించేది కాఫీ. ఒక కప్పు కాఫీ లేకుండా మీ రోజును ప్రారంభించడం కష్టమని మీరు భావిస్తున్నారా? రోజంతా రిఫ్రెష్‌గా ఉండేందుకు కాఫీ సహాయపడుతుంది. ఇది మైకము మరియు బద్ధకాన్ని ప్రేరేపించినప్పుడు, ఇది మీకు చాలా అవసరమైన పానీయం. కానీ మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, విషయాలు మీకు ఒకే విధంగా ఉండకపోవచ్చు. షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవడానికి అనుసరించాల్సిన అంతులేని పరిమితులు ఉన్నాయి.ఒక కప్పు కాఫీ అన్నింటినీ సరిచేయగలదని తిరస్కరించడం లేదు మరియు ఒక కప్పు కాఫీ బరువు, ఒత్తిడి, అలసట మరియు క్యాన్సర్ అవకాశాలను నిర్వహించడంలో సహాయపడుతుందని మద్దతు ఉంది. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది సురక్షితమేనా? అనేది ప్రశ్న. ఈ కథనాన్ని చదవండి మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాఫీ మంచిదా? కాదా? దాని గురించి ఇక్కడ తెలుసుకుందాం.మధుమేహ వ్యాధిగ్రస్తులకు కాఫీ సురక్షితమేనా?మధుమేహ వ్యాధిగ్రస్తులు 'ఏం తినాలి' మరియు 'ఏం తినకూడదు' అనే అంశం చాలా కాలంగా చర్చనీయాంశమైంది. కానీ కాఫీ మరియు టీ వంటి కెఫిన్ పానీయాల విషయానికి వస్తే, మనం తరచుగా హానిని చూడకుండా ఈ సమ్మేళనాల ప్రేమకు లొంగిపోతాము. కానీ మధుమేహం విషయానికి వస్తే, శరీరం ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గిస్తుంది, ఇది టైప్ 1 డయాబెటిస్‌కు కారణమవుతుంది లేదా ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించదు, ఇది టైప్ 2 డయాబెటిస్‌కు కారణమవుతుంది. ఇన్సులిన్ ప్రాథమికంగా ప్యాంక్రియాస్ ద్వారా స్రవించే హార్మోన్. ఇది కణాలలోకి చక్కెరను ప్రసరింపజేయడంలో సహాయపడుతుంది, ఇక్కడ అది సమర్థవంతంగా శక్తిగా మార్చబడుతుంది.గుండె వ్యాధి శరీరం తగినంత ఇన్సులిన్ తయారు చేయలేనప్పుడు లేదా సరిగ్గా ఉపయోగించలేనప్పుడు, ఆహారం నుండి గ్రహించిన చక్కెర రక్తంలో పెరుగుతుంది. ఇది అలసట, అధిక మూత్రవిసర్జన మరియు దాహం యొక్క భావాలకు దారితీస్తుంది. అలాగే, దీర్ఘకాలిక మధుమేహం గుండె జబ్బులు, దృష్టి నష్టం మరియు మూత్రపిండాల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది.

**కాఫీ మీ చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందా?**

సహజంగా చురుకుదనాన్ని మెరుగుపరచడానికి, బరువును నిర్వహించడానికి మరియు మీకు తక్షణ శక్తిని అందించడానికి కాఫీ తగినంత ఆరోగ్యకరమైనది. మధుమేహం విషయానికొస్తే, కాఫీ రక్తంలో చక్కెర పెరుగుదలకు కారణం కాదు. కానీ చక్కెర, పాలతో చేసిన క్రీమ్, ఐస్ క్రీమ్‌లు లేదా క్రీమ్ చీజ్ వంటి సంకలితాలు కాఫీలోని పోషక విలువలను తగ్గిస్తాయి. ఇది చక్కెర స్థాయిలలో అసమతుల్యత మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని కలిగిస్తుంది.అధ్యయనాల ప్రకారం, కాఫీలో అనేక రకాల యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరచడంలో మరియు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. వృద్ధాప్యం మరియు వ్యాధికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరిస్తుంది. అయితే, మీరు మధుమేహ వ్యాధిగ్రస్తులైతే, మీరు కాఫీ మరియు ఇతర కెఫిన్ ఆధారిత పానీయాల తీసుకోవడం మితంగా ఉండేలా చూసుకోండి. ఎందుకంటే ఇది రక్తపోటు స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది.

**పరిశోధనలు ఏం చెబుతున్నాయి**

మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ ప్రభావం గురించి అనేక అధ్యయనాలు ఉన్నాయి. ఒకసారి కాఫీ తాగడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుందని ఒక అధ్యయనం చూపిస్తుంది, అయితే ఇతర పరిశోధనలు చక్కెర మరియు పాలు జోడించకుండా కాఫీ తాగడం వల్ల సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించవచ్చని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, మధుమేహ వ్యాధిగ్రస్తులపై కాఫీ తాగడం యొక్క ప్రభావాన్ని నిర్ధారించడానికి మరింత పరిశోధన అవసరం.

**ముగింపు గమనిక**

నిజానికి, కొన్ని అధ్యయనాల ప్రకారం, కెఫీన్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని మరియు చివరికి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుందని నమ్ముతారు. మార్గదర్శకాల ప్రకారం, మధుమేహం ఉన్న వ్యక్తులు ప్రయోజనాలను పొందేందుకు మరియు సహజంగా చక్కెర స్థాయిలను నిర్వహించడానికి కాఫీని మితంగా తీసుకోవాలి.




# ఇంత పెద్ద విగ్గు.. ఎప్పుడైనా చూశారా?



ఇందులో ఎక్కువభాగం మహిళలే ఉంటున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన డానీ రెనాల్డ్స్ కూడా ఇదే కోవకు చెందుతుంది. 2017లో అమెరికా తార డ్రూ బ్యారీమోర్ ఓ టీవీ కార్యక్రమంలో 7 అడుగుల 4 అంగుళాల వెడల్పు గల విగ్గు ధరించి రికార్డు సృష్టించింది. ఆమెను స్ఫూర్తిగా తీసుకున్న డానీ తను కూడా అంతకంటే పెద్ద విగ్గు తయారుచేసి ధరించాల నుకుంది. ఈక్రమంలో ఇటీవలే 8 అడుగుల 6 అంగుళాల విగ్గు ధరించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఆమె గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందామా...

**ఆ కార్యక్రమం చూసి...**

అమెరికా తార డ్రూ బ్యారీమోర్ 2017లో ఓ కార్యక్రమంలో 7 అడుగుల 4 అంగుళాల విగ్గు ధరించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఈ విగ్గును నిపుణులైన కెల్లీ హాన్సన్, రాండీ కార్నాగ్నోలు తయారుచేశారు. ఆస్ట్రేలియాకు చెందిన డానీ రెనాల్డ్స్ ఈ కార్యక్రమాన్ని చూసి ఎంతో స్ఫూర్తి పొందింది. తను కూడా పెద్ద విగ్గు తయారు చేసి ధరించాలనుకుంది. అయితే స్వతహాగా ఆర్టిస్ట్ అయినా డానీకి ఇలా విగ్గు తయారు చేయడంలో ఎలాంటి అనుభవం లేదు. కానీ, తను అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలనుకుంది.రెండు నెలలు శ్రమించి...డానీ తన లక్ష్యాన్ని చేరుకోవడానికి పక్కా ప్రణాళికను రూపొందించుకుంది. విగ్గు డిజైన్ కోసం డ్రూ ధరించిన విగ్గునే స్ఫూర్తిగా తీసుకుంది. అందులో చిన్న చిన్న మార్పులు చేస్తూ ఒక డిజైన్‌ను రూపొందించింది. ఇందుకు కావాల్సిన సింథటిక్ జుట్టు, పెద్ద రిబ్బన్లు, ఫ్యాబ్రిక్‌ను సిద్ధం చేసుకుంది. అయితే విగ్గు తయారు చేయడంలో ఇంతకు ముందు ఎలాంటి నైపుణ్యం లేకపోవడంతో విగ్ ఆర్టిస్ట్ మెగ్ విల్సన్ సహాయం తీసుకోవాలనుకుంది. అయితే విగ్గు తయారు చేసే క్రమంలో ఆమెకు ఒక సవాలు ఎదురైంది. రికార్డు సాధించాలంటే పెద్ద విగ్గు తయారు చేయడమే కాకుండా దానిని ఎలాంటి ఇబ్బంది లేకుండా ధరించాలి. అప్పుడే రికార్డు సాధ్యమవుతుంది. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని మెగ్‌తో కలిసి రెండు నెలలు నిర్విరామంగా శ్రమించి విగ్గు తయారు చేసింది. ఇందుకోసం దాదాపు నాలుగు వేల ఆస్ట్రేలియా డాలర్లు ఖర్చు పెట్టిందట. అంటే మన కరెన్సీలో సుమారు 2.20 లక్షలు అన్నమాట.

**ప్రదర్శన కూడా భారీగానే..!**

రెండు నెలల పాటు శ్రమించి తయారు చేసిన విగ్గుకు అంతే స్థాయిలో ప్రచారం కల్పించాలనుకుంది డానీ. ఇందుకోసం అడిలైడ్‌లోనే అతి పెద్ద గ్యాలరీ అయిన 'ఏస్ గ్యాలరీ'ని ఎంచుకుంది. ఇటీవలే జరిగిన ఓ ఎగ్జిబిషన్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల ముందు దీనిని ప్రదర్శించింది. ప్రదర్శనకు ముందు డ్రూ రికార్డును ప్రస్తావిస్తూ మెగ్‌తో కలిసి తాను స్వయంగా పెద్ద విగ్గు తయారుచేశానని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత అభిమానుల చప్పట్ల నడుమ ఆ విగ్గును ధరించింది. ఈ కార్యక్రమంలో సెలబ్రిటీ విగ్ మేకర్ మ్యాట్ జాన్సన్ కూడా ఉన్నారు. ఆ తర్వాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారు ఆమెకు ప్రశంసాపత్రాన్ని అందించారు. అయితే దీనికి సంబంధించిన వీడియోని గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ వారు ఇటీవలే తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేశారు. దీనికి అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది.

# చిట్టిపొట్టి మిఠాయిలొచ్చాయ్!



నాలుగు గులాబ్‌జామున్లు ఒకేసారి నోట్లో వేసుకోగలరా... అరిసెను తుంచకుండా అమాంతం నమిలి మింగేయగలరా... భోజనంతో పాటు ఒకటికి నాలుగు బొబ్బట్లు తింటారా...ఇదివరకేమో కానీ ఇప్పుడైతే వాటన్నింటికీ 'యస్' చెప్పేయొచ్చు... ఎందుకంటే ఈ మిఠాయిలన్నీ చిట్టిసైజుల్లో వచ్చేశాయి మరి!'మిఠాయి'... ఈ పేరు వినగానే నోట్లో నీళ్లూరిపోతాయి. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరికీ ఇది తాయిలమే. అంతేనా... ఉద్యోగం వచ్చినా, పెళ్లి కుదిరినా, పాపాయి పుట్టినా, ఇల్లు కొన్నా... ఇలా జీవితంలో జరిగే ఆనందకరమైన సందర్భాలన్నింటినీ తీపితోనే పంచుకుంటాం. పండుగలన్నింటినీ స్వీట్లతోనే చేసుకుంటాం. శుభకార్యాలకు సూచిక లాంటిది కాబట్టే అన్ని వేడుకల్లోనూ రకరకాల మిఠాయిల్నీ చేర్చుతాం. కానీ ప్రస్తుతం– ఆరోగ్యపరంగా పాటిస్తున్న డైట్ల వల్లనో, లావు పెరగకూడదనో చాలా వరకూ మిఠాయిల్ని తినడం తగ్గించేస్తున్నారు. 'అమ్మో అంత తినలేం అంటూ' అరిసెలు, కజ్జికాయలు, బొబ్బట్ల లాంటి సంప్రదాయ స్వీట్ల జోలికే వెళ్లడం లేదు. ఇంటికొచ్చిన అతిథులు కూడా ఒకటి పూర్తిగా తినలేక, కాస్త తుంచేసి వదిలేయడం ఇష్టం లేక తినాలని అనిపించినా ముట్టుకోరు. మరి వీటన్నింటికీ పరిష్కారమే లేదా అంటే... కచ్చితంగా ఉందంటూ ఈ మినీ స్వీట్లకు రూపమిచ్చారు మిఠాయిల తయారీదారులు. ఇప్పటి వరకూ రుచుల్లోనే బోలెడన్ని వెరైటీల్ని తీసుకొస్తే... ఈమధ్య ఆకారాన్ని మార్చేసి చిట్టి మిఠాయిల్ని తయారుచేస్తున్నారు.ఎన్ని రకాలో...కొంతమంది గృహిణులు– పిల్లల కోసమనో, తినడానికి సులువుగా ఉంటుందనో చెక్కలూ బొబ్బట్లూ లాంటి పిండివంటల్ని మామూలు వాటికన్నా చిన్న సైజులో చేస్తుంటారు. సౌకర్యంగా ఉండే ఆ పద్ధతినే పాటిస్తూ ఇప్పుడు అన్ని రకాల మిఠాయిల్నీ మరింత చిన్నగా మినీ స్వీట్లలా మారుస్తున్నారు. నిమ్మకాయంత ఉండే గులాబ్‌జామ్ ద్రాక్ష పండు సైజులో, పూరీ అంత ఉండే బొబ్బట్లు, అరిసెలు... రూపాయి నాణెమంత పరిమాణంలో ఉంటాయి. ఇంకా పూతరేకులు, కజ్జికాయలు, కాజాల్లాంటివెన్నో అంగుళం సైజులో వస్తున్నాయి. అంతేనా, చిట్టి పరిమాణాల్లో బటన్ బాదుషా, బటన్ జాంగ్రీలూ వచ్చాయి. ఈ స్వీట్లే కాదు, చెక్కల్లాంటి కొన్ని పిండివంటలూ రూపాయి బిళ్ళల్లా పది ఇరవై కలిపితే గుప్పెడు నిండేలా దొరుకుతున్నాయి. స్వీట్ షాపుల్లోఇలా రెడీమేడ్‌గా అందుబాటులో ఉన్న చిట్టి మిఠాయిలతోపాటు మనకు కావాల్సిన పిండివంటల్నీ నచ్చినట్టు మినీ సైజుల్లో ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చి తయారు చేయించుకోవచ్చు. వీటిని తయారుచేయడం కాస్త శ్రమే కావొచ్చు కానీ మొత్తం ఒక్కసారే నోట్లో పెట్టుకునేలా ఉండే వీటి సైజు వల్ల లాభాలు మాత్రం చాలానే ఉన్నాయి. స్వీట్లు తినాలనిపించినప్పుడు పూర్తిగా నోరు కట్టేసుకోకుండా వీటిని ట్రై చేయొచ్చు. పైగా ఈ చిట్టి మిఠాయితో వృథా అవుతుందన్న ఇబ్బందితో ఎక్కువ తినాల్సిన అవసరమే రాదు. ముఖ్యంగా పిల్లలు కూడా కాస్త తింటూ కాస్త వదిలేస్తూ మిఠాయిని చెత్తబుట్టలో పారేయరు. సౌకర్యంతోపాటూ చూడ్డానికీ ముచ్చటగా కనిపించే ఈ మినియేచర్ మిఠాయిలు వేడుకల్లోనూ సరికొత్తగా కనిపిస్తాయి. 'నో చెప్పకుండా చటుక్కున తినేలా ఉన్న ఈ చిట్టి మిఠాయిల ఐడియా అదిరిపోయిందే' అంటూ అతిథుల నుంచి ప్రశంసలూ అందిస్తాయి.

# అసలే.. పరీక్షల సమయం!

పిల్లలకు పరీక్షలు. చదివినవన్నీ జ్ఞాపకం ఉండాలిలి.. చదవడానికి ఓపిక ఉండాలంటే పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలంటున్నారు నిపుణులు. పరీక్షలప్పుడు పిల్లల్లో సాధారణంగానే ఆందోళన, ఒత్తిడి మొదలవుతుంది. ఇవి కూడా శరీరంలోని శక్తిని హరిస్తాయి. నిస్సత్తువగా మారుస్తాయి. ఆరోగ్యంతోపాటు జీవక్రియలు సమన్వయం చేయగల శక్తి పిల్లలకు ఉండాలంటే పోషక విలువలున్న బ్యాలెన్స్‌డ్ డైట్ ద్వారానే వీలవుతుంది. శరీరం డీహైడ్రేట్ కాకుండా మంచినీళ్లను తాగించాలి. శారీరకంతోపాటు శ్వాస సంబంధిత వ్యాయామాలను చేయిస్తే తగినంత ఆక్సిజన్ అంది, శరీరం శక్తిమంతమవుతుంది. సమన్వయంగా.. కార్బొహైడ్రేట్లు, ప్రొటీన్లుసహా పాల ఉత్పత్తులు, తాజా కూరగాయలు, పండ్లు వంటివి రోజువారీ ఆహారంలో ఉండాలి. కార్బొహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని తీసుకుంటే నిద్ర వస్తుందని కొందరు భావిస్తారు. కానీ వీటిలో పీచు, చక్కెర స్థాయులు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణశక్తిని మెరుగ్గా ఉంచడమే కాకుండా శరీరాన్ని శక్తిమంతంగా మారుస్తాయి. అన్నం, గోధుమ, బీన్స్, అరటిపండ్లు వంటివి జీర్ణమవడానికి కొంత సమయం పడుతుంది. దీంతో కాస్తంత మందంగా అనిపించే అవకాశం మాత్రమే ఉంటుంది. అయితే వీటిని పిల్లలకు అందించడం తప్పనిసరి. అలాగే పండ్లు, పాల ఉత్పత్తుల్లోని కార్బొహైడ్రేట్లు, కాల్షియం వంటివి పిల్లలను ఒత్తిడికి దూరంగా ఉంచుతాయి. పండ్లతో చేసే స్మూతీలు రుచికరంగానూ ఉంటాయి. చదువుపై ఏకాగ్రతను పెంచుతాయి.అసమానతగా..

మూడుపూట్ల కడుపునిండా తినిపించాలి అనుకోవద్దు. కాస్త వెలితిగానే పెట్టండి.





# కంబ్యాక్ లో బుట్టబొమ్మ మనసు గెలిచిన చిత్రం!


టాలీవుడ్ ని కాదని బాలీవుడ్ కి వెళ్లిన పూజాహేగ్డే అలియాస్ బుట్టబొమ్మ ఎంత వేగంగా వెళ్లిందో అంతే వేగంగా మళ్లీ పెవీలియన్ చేరిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ ని కాదని బాలీవుడ్ కి వెళ్లిన పూజాహేగ్డే అలియాస్ బుట్టబొమ్మ ఎంత వేగంగా వెళ్లిందో అంతే వేగంగా మళ్లీ పెవీలియన్ చేరిన సంగతి తెలిసిందే. లక్కీగా అమ్మడు అక్కడ ఎక్కువ సమయం వృద్ధా చేయకుండా సౌత్ ఇండస్ట్రీకి తిరిగి వచ్చింది. సాధారణంగా ఇలా వెళ్లి వచ్చిన వారికి తిరిగి అవకాశాలు ఇవ్వడం అన్నది అంత వీజీ కాదు. ఎంతో అదృష్టం ఉంటే తప్ప సాధ్యం కాదు. ఆవిషయంలో బుట్టబొమ్మ లక్కీ గాళ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. కంబ్యాక్ లో స్టార్ హీరోలతోనే అవకాశాలు అందుకుంటుంది. తెలుగులో నాగచైతన్యతో ఓ సినిమాకి సైన్ చేసింది. కోలీవుడ్ లో సూర్య 44వ చిత్రంలోనూ ఈ అమ్మడే హీరోయిన్. దళపతి విజయ్ 69వ చిత్రంలో సైతం పూజానే హీరోయిన్. ఇవి చేతిలో అధికారికంగా ఉన్న ప్రాజెక్ట్ లు. అనధికారంగా ఇంకా మూడు నాలుగు సినిమాలకు కమిట్ అయినట్లు సమాచారం. అమ్మడు మాలీవుడ్ కి కూడా ఎంట్రీ ఇస్తుంది. అయితే వీటన్నింటిలో కల్లా బుట్టబొమ్మ మనసుకు దగ్గరైన రోల్ ఏది అంటే సూర్య 44వ చిత్రం అంటోంది. ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి విషయాలు పంచుకుంది. %-%ప్రేమ, యుద్ధం, నవ్వు చుట్టూ తిరిగే కథ ఇది. ఈ మూడు అంశాల్ని ఆధారంగా చేసుకుని ఇంత వరకూ సినిమా రాలేదు. ఈ కథకు నా పాత్ర వెన్నుముఖ. ఇంత ప్రాధాన్యత ఉన్న దక్కడం నిజంగా అదృష్టం అనే చెప్పాలిఅని తెలిపింది. %గూశ్రీంశీ =ఘుఃం% - మంచు ఫ్యామిలీ గొడవలు.. మంచు లక్ష్మి పోస్ట్ వైరల్ సూర్య 44వ చిత్రాన్ని కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. దర్శకుడిగా కార్తీక్ ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. రొటీన్ కి భిన్నమైన సినిమాలు తెరకెక్కించడంలో ఆయన స్పెషలిస్ట్. ఇప్పటివరకూ ఆయన తెరకెక్కించిన చాలా చిత్రాలు విజయాలు అందుకున్నవే. అలాంటి డైరెక్టర్ కి సూర్య లాంటి స్టార్ తోడవ్వడంతో 44పై అంచనాలు పీక్స్ కి చేరుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ కూడ పూర్తయింది.

# పీలింగ్స్ సాంగ్.
# చాలా భయపడ్డా



రష్మిక ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో కలిసి నేషనల్ క్రష్ రష్మిక మందన్న రీసెంట్ గా పుష్ప-2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో కలిసి నేషనల్ క్రష్ రష్మిక మందన్న రీసెంట్ గా పుష్ప-2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సుకుమార్ దర్శకత్వం వహించిన ఆ మూవీతో రష్మిక మరో హిట్ తన ఖాతాలో వేసుకున్నారు. సినిమాలో శ్రీవల్లి 2.0గా సందడి చేశారు. ముఖ్యంగా తన యాక్టింగ్ తో ఆకట్టుకున్నారు. ప్రతి సీన్ లో కూడా తన టాలెంట్ ఏంటో చూపించారు అమ్మడు. సాంగ్స్ లో కూడా తన గ్రేస్ తో ఇరగదీశారు. అయితే పీలింగ్స్ సాంగ్ లో తన స్టెప్పులతో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారారు. సాంగ్ రిలీజ్ అయ్యాక.. ఒక్కొక్కరు ఒక్కోలా స్పందించారు. కొందరు రష్మిక డ్యాన్స్ ను కొనియాడితే.. మరికొందరు విమర్శించారు. మిత్రన్ తో మెగాస్టార్ చిరంజీవి పెద్ద ప్రయోగమో! తాజాగా ఓ ఇంటర్వ్యూలో పీలింగ్స్ పాటపై రష్మిక మాట్లాడారు. సినిమా రిలీజ్ కు కొద్ది రోజుల ముందే సాంగ్ షూట్ చేశామని తెలిపారు. మొత్తం ఐదు రోజుల్లో పాటను పూర్తి చేశామని చెప్పారు. అల్లు అర్జున్ గారితో కలిసి డ్యాన్స్ చేస్తున్నందుకు మురిసిపోయానని పేర్కొన్నారు. కానీ మొదట్లో కాస్త భయంగా, అసౌకర్యంగా అనిపించిందని వెల్లడించారు. నార్మల్ గా తనను ఎవరైనా ఎత్తుకుంటే భయమేస్తుందని, సాంగ్ లో అల్లు అర్జున్ సర్ ఎత్తుకుని స్టెప్పేస్తారని తెలిపారు. అప్పుడు చాలా భయపడ్డానని చెప్పిన రష్మిక.. ఆ తర్వాత నార్మల్ గా అనిపించిందని పేర్కొన్నారు. షూటింగ్ అంతా ఫన్ తో జరిగిపోయిందని వెల్లడించారు. ఎలాంటి ఇబ్బందిగా అనిపించలేదని అన్నారుఅయితే సాంగ్ అందరికీ నచ్చకపోవచ్చని, అది ఎవరి ఇష్టం వాళ్లదని నేషనల్ క్రష్ అభిప్రాయపడ్డారు. తాను సినీ ప్రియులను ఎంటర్టైన్ చేయడానికే ఉన్నానని తెలిపారు రష్మిక. ఆ విషయంలో ఎక్కువ ఆలోచించినా తన కొమ్మును తానే నరుకున్నట్లు అవుతుందని అన్నారు. అలా జరగడం ఇష్టం లేదని చెప్పారు. కొద్ది రోజుల క్రితం.. కెరీర్ లోనే ఇప్పటివరకు పీలింగ్స్.. అత్యంత కష్టమైన సాంగ్ అని ఆమె తెలిపారు. చాలా కష్టమైన పాట కానీ ఎంజాయ్ చేశానని ట్వీట్ చేశారు. దీంతో ఆమె ట్వీట్ కు బన్నీ రిప్లై ఇచ్చారు. యు రాక్డ్ అని ప్రశంసించారు. అయితే పీలింగ్స్ సాంగ్.. యూట్యూబ్ లో భారీ వ్యూస్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. థియేటర్లలో కూడా

# కమల్ హాసన్ - అజిత్‌లా టాలీవుడ్ స్టార్ హీరోలు కోరతారా?



అభిమానం హద్దు మీరితే దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని గ్రహిస్తున్నారు స్టార్ హీరోలు. తమ పేరుకు ముందు బిరుదులను ఉపయోగించడం లేదా అతిశయోక్తి పదాలను ఉపయోగించడం వారికి నచ్చడం లేదు. అభిమానం హద్దు మీరితే దాని పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని గ్రహిస్తున్నారు స్టార్ హీరోలు. తమ పేరుకు ముందు బిరుదులను ఉపయోగించడం లేదా అతిశయోక్తి పదాలను ఉపయోగించడం వారికి నచ్చడం లేదు. ఇంతకుముందు విశ్వనటుడు కమల్ హాసన్ తన పేరుకు ముందు ఉలగనాయగన్ (విశ్వనటుడు) లాంటి బిరుదులు అవసరం లేదని అభిమానులు తనను సింపుల్ గా కమల్ అని పిలవాలని కోరారు. ఇప్పుడు తలా అజిత్ కూడా ఇంచుమించు అలాంటి అభ్యర్థనతో అభిమానుల ముందుకు వచ్చారు. అతిశయోక్తి పిలుపు సందర్భం గురించి ప్రస్థావిస్తూ తన అసౌకర్యాన్ని బయటపెట్టారు. తన పేరుతో వైరల్ అయిన కడవూలే అజితే నినాదం ఇకపై మానేయాలని తన అభిమానులను అభ్యర్థిస్తూ అజిత్ మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నినాదాలు శ్లోకాలు ఉపయోగించడం తనకు ఇష్టం లేదని అజిత్ అన్నారు. ఆంగ్లం- తమిళం రెండింటిలో విడుదల చేసిన ప్రకటనలో అజిత్ తన అభిమానులకు కొన్ని విషయాలపై దిశానిర్ధేశనం చేసారు. తన పేరు పక్కన పేర్కొన్న ఏవైనా అతిశయోక్తి పదాలు లేదా బిరుదులను ఉపయోగించకుండా ఉండమని తన అభిమానులను కోరాడు. , అజితే! అనే నినాదం ఈవెంట్‌లు, బహిరంగ సభలలో వినిపిస్తున్నాయి. దీంతో నేను అసౌకర్యంగా ఉన్నాను. బహిరంగ ప్రదేశాలలో ఈ నినాదాలు దయచేసి ఆపండి. నిగ్రహించుకోండి.. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, ఎవరినీ నొప్పించకుండా జీవించాలని నా హృదయపూర్వక అభ్యర్థన. మీరు మీ కుటుంబాలను బాగా చూసుకోండి.. చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఉండండి.. జీవించనివ్వండి! అని అజిత్ ఈ ప్రకటనలో తెలిపారు. %గూశ్రీంశీ =ఘుఃం% - పుష్ప 2: సీనియర్ హీరో స్పెషల్ రివ్యూ.. అద్భుతం అంటూ.. అగ్ర కథానాయకుడు కమల్ హాసన్ కూడా తన పేరును ప్రస్తావించేటప్పుడు %-%ఉలగనాయగన్%-% వంటి ట్యాగ్‌లను ఉపయోగించవద్దని తన అభిమానులు, ప్రేక్షకులు, మీడియా సహా సినీ పరిశ్రమ వ్యక్తులను కోరారు. ప్రతి ఒక్కరూ తనను కమల్ హాసన్ లేదా కమల్ లేదా కెహెచ్ అని పిలవాలని కూడా ఆయన అభ్యర్థించారు. కళారంగంలో తాను నేర్చుకుని ఎదిగేందుకు ఇష్టపడతానని కమల్ అన్నారు. అజిత్, కమల్ హాసన్ తరహాలోనే ఇకపై టాలీవుడ్ హీరోలు కూడా తమ పేర్లకు ముందు అతిశయోక్తి పదాలు, బిరుదులు ఆపాలని తమ అభిమానులను కోరతారా లేదా వేచి చూడాలి.

# షబ్ శెట్టి - ప్రభాస్ కాంబో..
## ఇది అసలు మ్యాటర్!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస ప్రాజెక్టులతో ప్రస్తుతం బిజీగా ఉన్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస ప్రాజెక్టులతో ప్రస్తుతం బిజీగా ఉన్న విషయం తెలిసిందే. "సలార్ 2," "కల్కి 2.,'' "స్పిరిట్," "ఫౌజీ" వంటి భారీ చిత్రాలతో పాటు మరిన్ని ఆసక్తికరమైన కథలు అతని లైనప్‌లో ఉన్నాయి. అలాగే ఇటీవల, హొంబాలే ఫిలిమ్స్ నిర్మాణంలో ప్రభాస్ హీరోగా రిషబ్ శెట్టి కథ అందించినట్లు వార్తలు వచ్చాయి. "కాంతార" చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న రిషబ్ శెట్టి, ప్రభాస్ కోసం ఒక పవర్ఫుల్ కథను రాశారని టాక్ వచ్చింది.. కోరతారా? హొంబాలే ఫిలిమ్స్ ఇప్పటికే "సలార్" చిత్రంతో ప్రభాస్‌తో కలిసి పనిచేస్తోంది. మొదటి పార్ట్ సక్సెస్ కావడంతో కొనసాగింపుగా "సలార్ 2" కూడా రూపొందనుంది. ఈ కాంబినేషన్ పట్ల ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. అలాగే హొంబాలే సంస్థలో ప్రభాస్ మరో మూడు ప్రాజెక్టులను చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇక అందులో భాగంగా రిషబ్ శెట్టి, ప్రభాస్ కోసం కథను వినిపించినట్లు టాక్ వచ్చింది. ఇక రిషబ్ శెట్టి ప్రభాస్ కోసం కథ అందించారన్న వార్తల్లో నిజం లేదని తెలుస్తోంది. హొంబాలే ఫిలిమ్స్ నెక్స్ట్ ప్రాజెక్ట్ కోసం ఇంకా కథను ఫైనలైజ్ చేయలేదన్నది తాజా సమాచారం. హొంబాలే ఫిలిమ్స్ వంటి ప్రెస్టీజియస్ బ్యానర్ ప్రభాస్‌తో కలిసి మూడు బిగ్గెస్ట్ పాన్ ఇండియా ప్రాజెక్టులను రూపొందించేందుకు ఆసక్తి చూపిస్తోందనేది స్పష్టమవుతోంది. అందులో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోనే మరొకటి రానుండగా లోకేష్ కనగరాజ్ తో కూడా ఒకటి చేసే అవకాశం ఉందట. హొంబాలే ఫిలిమ్స్ నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు ఈ ప్రాజెక్ట్‌పై క్లారిటీ రావడం కష్టమే. ఇప్పటికే "సలార్ 2 " "కల్కి 2," "స్పిరిట్" వంటి భారీ ప్రాజెక్టులతో ప్రభాస్ రెడి అవుతున్నారు. ఈ నేపథ్యంలో, రిషబ్ శెట్టి కథతో ఆయన ఓ కొత్త ప్రాజెక్ట్ చేయాలని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక మరోవైపు రిషబ్ కాంతార 2 సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ప్రీక్వెల్ గా రానున్న ఆ సినిమా హై విజువల్స్ తో భారీ బడ్జెట్ పాన్ ఇండియాగా రానుంది. ఇప్పటికే సగానికి పైగా షూటింగ్ పూర్తి చేసుకున్న రెండవ కాంతార హై విజువల్ ఎఫెక్ట్స్ తో పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్లే రిలీజ్ కానుంది. తప్పకుండా సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. ఇక మరోవైపు ప్రభాస్ రాజాసాబ్ హారర్ మిస్టరీ నేపథ్యంలో రానుంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ లో విడుదల చేయనున్నారు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986